# రహదారి భద్రతకు కంటిచూపు కీలకం : సిపి గౌస్‌అలం



16లో



కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 27, ఫిబ్రవరి 2026 16 పేజీలు

## ఇంటిపోరు

# ఇంతింత కాదయా!



### హుజురాబాద్ సొంతింటిలో పొగసూరుతున్న కుంపటి..

### బిఆర్ఎస్ ముఖ్య నేతల పక్క చూపులు...?

### ఆ అధినేత స్పందించకపోతే.. భవిష్యత్తుకే ముప్పు.. ?

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాజకీయాలలో శాశ్వత శత్రువులు కానీ, శాశ్వత మిత్రులు కానీ ఉండరు అంటారు పెద్దలు.. సమకాలిన రాజకీయాలలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నేతలు ఉదయం సుర్యోదయానికి ముందు ఒక పార్టీ కండువా.. సాయంత్రానికి మరో పార్టీ కండువా కప్పుకుని దర్శనమిస్తున్న ఈకలియుగ రాజకీయాలలో ఏ రాజకీయ పార్టీ నేతతో ఎవరు ఎంతకాలం కొనసాగుతారో.. ఎవరు ఎప్పుడు బ్రేకప్ చెప్పుతారో.. రాష్ట్రంలోని 119అసెంబ్లీ శాసనసభ నియోజకవర్గాలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం అంటే అంత ఆశమాషీకాదు.. ఉద్యమాలకు పురటిగడ్డ హుజురాబాద్ ప్రాంతం. ఆరితేరిన రాజకీయ నాయకులు ఇక్కడ అన్ని పార్టీలలో అందరు సమవుజ్జులే.. ఎక్కడ ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ, మున్సిపాలిటీల ఎన్నికలలో ఎక్కడ బెడిసి కొట్టిందో.. ఎవరి మనస్సులు ఎక్కడ నోచ్చుకున్నాయో.. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ అధినేత ఎవరిని ఎక్కడ చిన్నచూపు చూసారో..

2 లో

## అంతర్జాతీయ లాజిస్టిక్ పవర్ హౌస్‌గా తెలంగాణ : మంత్రి శ్రీధర్ బాబు



2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మెస్సే ముంచెన్ ఇండియా నిర్వహిస్తున్న ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026 సదస్సులో గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు.

## సిఎంఓ అధికారిగా

# అవతారం..

### ప్రభుత్వ అధికారులే లక్ష్యంగా మోసాలు..

### నిందితుడి అరెస్ట్



2లో

వేములవాడ, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంఓ) అధికారిగా నటిస్తూ ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టిస్తున్న ఘరానా మోసగాడిని బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి బుధవారం నిందితుడి వివరాలను మీడియాకు వెల్లడించారు.

## గోదావరి పుష్కరాలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు



### అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

2లో

### 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

## కరీంనగర్ కలెక్టర్‌గా చిత్రా మిశ్రా



2లో

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా మొత్తం 45 మంది అధికారులకు స్థానచలనం కలిగింది. అందులో భాగంగా ప్రస్తుత కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బదిలీ అయ్యారు.

# హుజూరాబాద్ సొంతింటిలో పొగసూరుతున్న కుంపటి..

### బిఆర్ఎస్ ముఖ్య నేతల పక్క చూపులు...?

### ఆ అధినేత స్పందించకపోతే.. భవిష్యత్తుకే ముప్పు.. ?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాజకీయాలలో శాశ్వత శత్రువులు కానీ, శాశ్వత మిత్రులు కానీ ఉండరు అంటారు పెద్దలు.. సమకాలిన రాజకీయాలలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నేతలు ఉదయం సుర్యోదయానికి ముందు ఒక పార్టీ కండువా.. సాయంత్రానికి మరో పార్టీ కండువా కప్పుకుని దర్శనమిస్తున్న ఈకలియుగ రాజకీయాలలో ఏ రాజకీయ పార్టీ నేతతో ఎవరు ఎంతకాలం కొనసాగుతారో.. ఎవరు ఎప్పుడు బ్రేకప్ చెప్పుతారో.. రాష్ట్రంలోని 119అసెంబ్లీ శాసనసభ నియోజకవర్గాలలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం అంటే అంత ఆశమాషీకాదు.. ఉద్యమాలకు పురటిగడ్డ హుజురాబాద్ ప్రాంతం. ఆరితేరిన రాజకీయ నాయకులు ఇక్కడ అన్ని పార్టీలలో అందరు సమవుజ్జులే.. ఎక్కడ ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ, మున్సిపాలిటీల ఎన్నికలలో ఎక్కడ బెడిస కొట్టిందో.. ఎవరి మనస్సులు ఎక్కడ నోచ్చుకున్నాయో.. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ అధినేత ఎవరిని ఎక్కడ చిన్నచూపు చూసారో.. ఇటీవల జరిగిన రెండు మున్సిపాలిటీల ఎన్నికలలో 60వార్డులలో రాజకీయాలలో ఆరితేరిన నేతలను తెరచాటున ఓటమికి రహస్యంగా తెరవెనుక కృషి చేసారన్న వదంతులతో ఆ పార్టీ నుండి గెలిచిన వారు, ఓటమి పాలైనవారు మొత్తం ఐదు మండలాలకు చెందిన 30-40 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రథమశ్రేణి ఆగ్రనేతలు జమ్మికుంట ప్రాంతంలో రహస్యంగా సమావేశమై అధినేత తీరుతెన్నులపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తమకు జరిగిన పరాభవంపై పలువురు నేతలు అక్కసు వెల్లగక్కడంతో హుజురాబాద్ నియోజకవర్గ సొంతింటిలో ఒక్కసారిగా కుంపటి పొగలు ఐదు మండలాల పరిధిలో చుట్టుముట్టాయని రాజకీయ పరిశీలకులు గంటపథంగా చెబుతున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగుతే భవిష్యత్తులో అధినేతకు సంకటంగా పరిస్థితులు దాపరిస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### అసలేం జరిగింది..

### ఊడలు దిగిన నేతల ఓటమికి కారకులు ఎవరు..?

హుజురాబాద్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితికి చెందిన శాసనసభ్యుడు ఎన్నికై గత రెండు సంవత్సరాలుగా ఎక్కడ తన ఉనికికి భంగం వాటిల్లకుండా పార్టీ శ్రేణులను అందరిని కలుపుకుంటూ నియోజకవర్గంలో ముందుకుసాగుతున్నప్పటికి రాష్ట్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే అంటేనే.. ఒక ఫైర్ బ్రాండ్‌గా.. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ముద్రపడి పోయాడు. ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ, రెండు మున్సిపాలిటీల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఎక్కడ మెట్టు కిందికి దిగకుండా ఉనికిని చాటిచెప్పేందుకు వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపాలిటీల చైర్మన్ వరకు ఉనికికి భంగం వాటిల్లకుండా హుజురాబాద్ మున్సిపాలిటీని అధికార పార్టీ కైవసం చేసుకోగా, జమ్మికుంట మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ రాజకీయ ఎత్తుగడులతో కైవసం చేసుకోవడం రాష్ట్రంలో చర్చానీయాంశంగా మారిపోయింది. హుజురాబాద్‌లో 30 స్థానాలలో 8స్థానాలలో బిఆర్ఎస్ గెలుపొందడం, జమ్మికుంటలో 30 స్థానాలకుగాను, 12స్థానాలు గెలుపొందడం ఇంత వరకు బాగానే ఉంది. ఓటమిపాలైన వార్డులలో బిఆర్ఎస్ పార్టీలలో తలలు పండిన మర్రిచెట్టు ఊడలు పారుకుపోయిన అపర రాజకీయ అనుభవం ఉన్న నాయకులు ఓటమిపాలవడం నియోజకవర్గంలో చర్చానీయంశంగా మారింది. ఈ అంశంపై పలు పలు విధాలుగా రెండు మున్సిపాలిటీల పరిధిలో వదంతులు వ్యాపిస్తుండడంతో కొద్ది రోజుల క్రితమే నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమాలాపూర్ మండలాలకు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నేతలు రహస్య సమావేశం కావడం అనేక దారులకు తావిస్తున్నది.

### రహస్యబేటిలోని అంశాలు ఏమిటి..?

బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రథమ శ్రేణి నేతలు జమ్మికుంట ప్రాంతంలో జరిగిన రహస్య సమావేశంలో అనేక విధాలుగా వారి కడుపులో ఉన్న ఆవేదనలను తమ ఓటమికి గలకారణాలను భావోద్వేగ పూరితంగా బయటకు కక్కినట్లు తాము గెలవడానికి నమ్ముకున్న అధినేత ఆశించినంత సహకరించలేదని, పరోక్షంగా ఓటమికి పావులు కదిపాడని, చెప్పుడు మాటలు.. వదంఉతులు ఎవి ఎంతవరకు నిజమో ఓటమిపాలైన నాయకులు వారి బాధను వెల్లగక్కినట్లు తెలుస్తుంది..? మరికొందరు నేతలు తాము నిరాదరణకు గురవుతున్నామని..? తమను నాయకుడిగా గుర్తించడంలేదని, అయినవారికి ఆకులలో ఫలహారం.. కానివారికి బంగారు పల్లెంలో పెట్టినట్లుగా తమ పరిస్థితులు దాపరించాయని ఇలాగే కొనసాగుతే భవిష్యత్తులో తమ రాజకీయ ఉనికికి ప్రమాదం పొంచిఉందని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు " ప్రభాతవార్తకు " విశ్వసీనయ సమాచారం. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో అభ్యర్థులకు భిఫాంలు ఇచ్చే సమయంలో అధినేత విబజించి పాలించినట్లుగా ఒకొక్కక్కరికి ఒక సమయంలో ఒక్కొక్క తీరు భరోసా ఇస్తూ, కొందరిని నెత్తిన ఎత్తుకున్నాడని, మరికొందరిని నేలపై పడేసాడని పరోక్షంగా తమ ఓటమికి కారకుడయ్యాడని వారు తమ బాధను వెల్లడించినట్లు సమాచారం.

### పక్కా పార్టీలవైపు ఎదురుచూపులు...?

నియోజకవర్గంలో తాము ఇంత కాలం నమ్ముకుని ఆ నేత వెంట ఉన్న నాయకులు తమకు అన్యాయం జరిగిందన్న ఆవేదనతో.. తాము ఓటమిపాలుకావడానికి ఎన్నో శక్తులు తమపై పరోక్షంగా పనిచేసేయాన్న బాధతో ఐదు మండలాల నేతలు.. ఇందులోనే కొనసాగుదామా..? లేక ఒకనాడు రాజకీయంగా మన ఎదుగుదలకు కారకుడైన ఆ నేతవైపు పోదామా..? ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీవైపు అడుగులు వేద్దామా అనే సమలోచనలు, సమావేశంలో పాల్గొన్న నేతలు వారి మనోభావాలను వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గంలో ఒక పార్టీలోకి వెల్దామంటే ఆ పార్టీలో ఇద్దరు అధినేతల పోరు.. అందులో వర్గాలు.. మరో పార్టీలోకి పోదామంటే.. ఇక్కడ ఒక నాయకుడు, రాష్ట్ర రాజధానిలో మరో నాయకుడు అనే సమలోచనలు చేసినట్లు తెలుస్తుంది. మరో సమావేశంలో మన రాజకీయ భవిష్యత్తుపై మనం స్పదించకపోతే ప్రస్తుతం ఉన్న అధినేతల వల్ల మనకు ఎంతవరకు లాభం...? ఎంత వరకు నష్టం... ఇప్పుడు జరిగిన నష్టం మాటేంటి అంటూ కొందరు నేతలు సూటిగా ప్రశ్నలు వేసి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కొందరు టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ రహస్య సమావేశం వెనుక రానున్న రోజుల్లో ఎవరు భవిష్యత్తు ఎంటిదో కాలమే నిర్ణయిస్తుందని నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

# సిఎంఓ అధికారిగా అవతారం..

### ప్రభుత్వ అధికారులే లక్ష్యంగా మోసాలు.. నిందితుడి అరెస్ట్

**వేములవాడ, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎమ్ఓ) అధికారిగా నటిస్తూ ప్రభుత్వ అధికారులను బురిడీ కొట్టిస్తున్న ఘరానా మోసగాడిని బోయినపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి బుధవారం నిందితుడి వివరాలను మీడియాకు వెల్లడించారు.

### బెట్టింగుల వ్యసనం.. సులభంగా డబ్బు కోసం అక్రమ మార్గం

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కుంట్లూర్ ప్రాంతానికి చెందిన రాయబండి సూర్యప్రకాష్ చారి (45), గతంలో రామోజీ ఫిలిం సిటీ సమీపంలోని ప్రైవేట్ సంస్థల్లో ఆఫీస్ బాయ్‌గా పనిచేసేవాడు. మలక్‌పేట్ ప్రాంతంలో గుర్రపు పందేల (బెట్టింగ్)కు అలవాటు పడిన సూర్యప్రకాష్, విలాసాలకు డబ్బు సరిపోక దొంగతనాలకు అలవాటు పడ్డాడు. గతంలో మూడు మోటార్ సైకిళ్లను దొంగిలించిన కేసులో హయత్‌నగర్ పోలీసులు ఇతడిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

### అధికారులకే బెదిరింపులు...

జైలు నుండి వచ్చిన తర్వాత తన పంథా మార్చిన సూర్యప్రకాష్, వార్తాపత్రికల ద్వారా ప్రభుత్వ అధికారుల ఫోన్ నంబర్లు సేకరించేవాడు. తాను సిఎంఓ కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని నమ్మబలు కుతూ.. "అందరూ అధికారులు డబ్బులు ఇస్తున్నారు, మీరు కూడా కట్టాలి" అంటూ భయపెట్టేవాడు. ఫోన్ పే ద్వారా డబ్బు పంపాలని, లేనిపక్షంలో శాఖాపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించి వసూళ్లకు పాల్పడేవాడు. ఇలా సంపాదించిన డబ్బును తిరిగి గుర్రపు పందేలకే తగలేసేవాడు. నిందితుడిపై ఇప్పటికే హైదరాబాద్ సిసిఎస్ (2), సనత్ నగర్ (1), సిద్దిపేట (2), జగిత్యాల (1) సహా వివిధ జిల్లాల్లో 10కి పైగా కేసులు నమోదయ్యాయి.

### మిడ్ మానేరు అధికారి ఫిర్యాదుతో చిక్కాడు

ఈ నెల 23న బోయినపల్లి మండలం మిడ్ మానేరు ప్రాజెక్టు డీఈఈ రఘుపతికి నిందితుడు ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేశాడు. అనుమానం వచ్చిన అధికారి వెంటనే బోయినపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. బుధవారం నిందితుడు నేరుగా డబ్బులు తీసుకోవడానికి కోదురుపాక ప్రాంతానికి రాగా, సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఉంచిన పోలీసులు అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి నుండి ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, బోయినపల్లి ఎస్.ఐ రమాకాంత్, కానిస్టేబుళ్లు కోటి, అచ్యుత్, వెంకటేష్, తేజలను ఏఎస్పీ రుత్విక్ సాయి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.




# 2047 నాటికి అంతర్జాతీయ లాజిస్టిక్ పవర్ హౌస్‌గా తెలంగాణ : మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో 'మెస్సే ముంచెన్ ఇండియా' నిర్వహిస్తున్న 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కీలక రంగాల్లో లాజిస్టిక్ రంగం ప్రధానమైనదని, 2047 నాటికి ఈ విభాగంలో తెలంగాణను తిరుగులేని శక్తిగా మార్చేందుకు 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. భౌగోళిక విస్తీర్ణంలో 11వ స్థానంలో, జనాభాలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీలో 5 శాతం వాటాను కలిగి ఉందని, దీనిని 2047 నాటికి 10 శాతానికి పెంచడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే మహత్తర లక్ష్య సాధనలో లాజిస్టిక్ రంగానిదే కీలక పాత్ర అని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ వంటి మార్పులు ఈ రంగాన్ని సమూలంగా మారుస్తున్న తరుణంలో, తెలంగాణ తన భౌగోళిక అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుని ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్-2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టులు మరియు 'తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0' వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా మారుస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం వస్తువుల ఉత్పత్తికే పరిమితం కాకుండా, ప్రపంచం ఊహించని వేగంతో వాటిని డెలివరీ చేసే 'లాజిస్టిక్ పవర్ హౌస్'గా తెలంగాణ ఎదగడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఇంటిగ్రేషన్ మరియు గ్రీన్ లాజిస్టిక్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను సిద్ధం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్‌ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్ మరియు గ్రీన్ మొబిలిటీ వంటి విభాగాల్లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్' ప్రస్థానంలో భాగస్వాములు కావాలని మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన పద్ధతులు మరియు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలతో ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# కరీంనగర్ కలెక్టర్‌గా చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా మొత్తం 45 మంది అధికారులకు స్థానచలనం కలిగింది. అందులో భాగంగా ప్రస్తుత కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బదిలీ అయ్యారు. ఆమెను కార్మిక శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏటూరునాగారం ఐటీడీఏ పీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిత్రా మిశ్రా కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా కరీంనగర్ డీఆర్ఓ వెంకటేశ్వర్లు కూడా బదిలీ అయ్యారు. వారిని నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా నియమించారు.

# గోదావరి పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..

### 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, ఈఈ ఆర్ అండ్ బి, ఈఈ మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టాలి

వాటిల్లో ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరించాలి

ఐకమత్యంగా పట్టణాభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పట్టణంలో ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నూతన పాలకవర్గానికి సూచించారుజగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ముఖ్య అతిథిగా హాజరై శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమీండ్ల వాణి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,సీనియర్ నాయకులు గట్టు సతీష్,కౌన్సిలర్ లు అధికారులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పారిశుధ్యం పచ్చదనం టౌన్ ప్లానింగ్ ,పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలని అన్నారు.వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు.త్వరిత గతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధాన సమస్యలు,బడ్జెట్ కేటాయింపుల పై చర్చించాలి.జగిత్యాల పట్టణ అభివృద్ధి కి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

## పాక్సో కేసులో ఇద్దరికి 04 సం.జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 26,ప్రభాత వార్త

మైనర్ బాలిక పై బలవంతపు వేధింపుల (పొక్సో) కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 2000/ రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ గారు గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను 2021 సంవత్సరంలో వరుసకి అన్న అయిన తూర్పటి ప్రవీణ్ శీ/ర జానీ అను అతను బలవంతపు వేధింపులకు గురి చేయగా అట్టి విషయంలో ప్రవీణ్ తండ్రి అయిన జానీ మరియు నానమ్మ అయిన పొచవ్వ లు ఎవరికైనా చెప్తే చంపేస్తాం అని బాధితులని బెదిరించారు. ఇట్టి విషయం పై బాధితురాలి యెక్క తల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేయగా దర్యాప్తు అనంతరం అప్పటి సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినాడుప్రాసిక్యూషన్ తరపున పి.పి.లు వేముల లక్ష్మీ ప్రసాద్, పెంట శ్రీనివాస్ వాదించగా,దిలీలీ ఎస్.ఐ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్లు శ్రీనివాస్,నవీన్ లు కోర్టులో 10 మంది సాక్షులను ప్రవేశపెట్టాగా,కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల పొక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ గారు ఇద్దరు నిందుతులు అయినటువంటి తూర్పటి జానీ,తూర్పటి పొచవ్వకి నాలుగు సంవత్సరల జైలు శిక్ష తో పాటు ఒక్కక్కరికి 2000/ రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.తూర్పటి ప్రవీణ్ మైనర్ కావడం వలన అతని మీద కేసు ప్రస్తుతం జువెనైల్ కోర్టులో నడుస్తుందని తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీలు వేముల లక్ష్మి ప్రసాద్,పెంట శ్రీనివాస్,దిలీలీ ఎస్.ఐ రవీంద్రనాయుడు,కోర్ట్ కానిస్టేబుల్ లు నవీన్, శ్రీనివాస్, అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ వెంకటకృష్ణ,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కేసీ కెనాల్ లో మృతదేహం ఆచూకీ లభ్యం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని కాకతీయ కెనాల్ నీటిలో కొట్టుకుపోతున్న మృతదేహం ఆచూకీ లభ్యమైనది. గురువారం కాకతీయ కెనాల్ లో హుజురాబాద్ పట్టణ శివారులో మృతదేహం నీటిలో కొట్టుకుపోతుండగా గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో, నీటి ప్రవాహాన్ని అధికారులు తగ్గించారు. దీంతో నీటిలో కొట్టుకుపోతున్న మృతదేహం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఆగింది. కాగా మృతుడు హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ గణేష్ గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అదుపు తప్పిన లారీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు సమీపంలో వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి పై గురువారం అదుపు తప్పిన లారీ బైకును, చెట్టును ఢీకొంది. ప్రకాశం జిల్లా కందుకూరు నుండి బళ్లార్ష కు లారీలో కర్ర లోడ్ తో లారీ హుజురాబాద్ వద్ద డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో అదుపు తప్పింది. దీంతో ఎదురుగా ఉన్న చెట్టుకు, బైక్ ను ఢీకొని ఫర్నిచర్ షాపు ముందు ఉన్న ఫర్నిచర్ పై నుండి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా వెంటనే అతడిని 108 వాహనంలో ప్రభుత్వ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఆకెనపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



భారీ మెజారిటీతో ఎన్నికైన ఆకెనపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ దంపతులకు గ్రామంలోని కుచ్చులకంటి కుటుంబ సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విశేష మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మాజీ సర్పంచ్ కుచ్చులకంటి గిరిధర్ రావు తనయులు కుచ్చులకంటి రాంకిషన్ రావు, సోదరులు మరియు కుటుంబ సభ్యులు సర్పంచ్ దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాదె స్రవంతి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు కూడా గ్రామ సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తామని చెప్పారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

లక్ష్మీపూర్ గ్రామంలో విషాదం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



వ్యాపారంలో వచ్చిన నష్టాలు,పెరిగిన అప్పులు తీర్చే మార్గం కనిపించక ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాలు ఇలా ఉన్నాయిలక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వందుల మహేష్37 సంవత్సరాలు,గత కొంతకాలంగా ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో అప్పులు చేసి మూడు వేర్వేరు ప్రాంతాలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను ప్రారంభించాడు.అయితే,ఆశించిన స్థాయిలో వ్యాపారం సాగకపోవడంతో భారీగా నష్టాలు వచ్చాయి.చేసిన అప్పులు తీర్చే మార్గం లేక,అప్పుల వారి వేధింపులు తట్టుకోలేక గత కొన్ని రోజులుగా మహేష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఈ క్రమంలో బుధవారం రాత్రి లక్ష్మీపూర్ గ్రామ శివారులోని రైతు వేదిక వద్దకు వెళ్లిన మహేష్,అక్కడ ఉన్న ఇనుప పైపుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి భార్య గర్వాంధుల జమున ఇచ్చిన ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.మృతుడికి భార్య,ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## 70 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగర శివారు లోని బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఆటోలో తరలిస్తున్న



12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా కిసాన్ నగర్ కు చెందిన గంట మల్లేష్ గంట లక్ష్మణులు బియ్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఆరేపల్లి లో పత్తి స్వామి దాస్ అక్రమంగా నిల్వచేసిన 20 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బొమ్మకల్లోని కృష్ణ నగర్ ప్రాంతంలో ఓ గొడవలో నిల్వచేసిన 39 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని శివనాథుని సత్యనారాయణ పుల్కం సత్తయ్యలు ను అదుపులోకి తీసుకున్నారు. పేదలకు అందాల్సిన పిడిఎస్ రైస్ ను అక్రమంగా నిల్వ చేస్తున్నారన్న సమాచారంతో కరీంనగర్ రూరల్ పోలీసులు సమాచారం మేరకు దాడులు నిర్వహించి గురువారం ఒక్కరోజే 70కి ఉండాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యంలో విజిలెన్స్ అధికారులకు అప్పగించి నిందితులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.


**_CHANGE OF NAME_**

**BOLAVENA LUCKY** S./. **BOLAVENA SAMPATH**
AGE: 16 YEARS OCCUPATION: STUDING
ADD: 2-24/3, MACHANAPALLI. JAMMIKUNTA.
PO: JAMMIKUNTA 505122 DIST: KARIMNAGAR
(TELANGANA) THAT I HAVE CHANGED MY NAME
**BOLAVENA LUCKY** FROM **BOLAVENA SIRI**.
SHOULD BE CONSIDERED FOR ALL RECORDS AND TRANSACTIONS.

## మాంసం ఉత్పత్తులపై లబ్ధిదారులకు శిక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్లలోని పివి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో భాగమైన పశు వైద్య కళాశాల, కోరుట్లలో పశు ఉత్పత్తుల సాంకేతిక విభాగంలో గురువారం 25 మంది ఎస్సి లబ్ధిదారుల కోసం మాంస ఉత్పత్తి, విలువ జోడింపు మాంసం ఉత్పత్తులపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాంస ఉత్పత్తి, మాంస ప్రాసెసింగ్ ప్రాముఖ్యతపై వివరంగా మాట్లాడారు. ఎక్కువ పోషక విలువ కలిగిన ఆహారాల వైపే మారడం తగిన అవసరం ఉందని ముఖ్యంగా వెల్లడించారు. చిన్న స్థాయి వ్యవసాయంలో కుందేలు పెంపకం (రాబిట్రీ), పంది పెంపకం (పిగ్గరీ), గొర్రెలు మేకల పెంపకం, కోళ్ల పెంపకం తో పాటు క్వైల్ పెంపకం వంటి అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఈ కుమార్ , డాక్టర్ సుష్మ, డాక్టర్ అనిత, డాక్టర్ శిరీష, డాక్టర్ భవ్య, డాక్టర్ రాజు, డాక్టర్ అర్చన, డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ ఆలియా తహసీన్ పాల్గొన్నారు.

## పిఆర్బిఎం కళాశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని పిఆర్బియం కళాశాలను అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్. లత సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్ర ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, నిర్వహణ విధానాన్ని వారు సమీక్షి ంచి ప్రశంసించారు. కేంద్రంలో క్రమశిక్షణతో పాటు పారదర్శకంగా నిర్వహణ జరుగుతుందని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డివో జివాకర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి . నారాయణ పాల్గొన్నారు.

## కుంభేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషన్ ప్రథమ ఛైర్మన్!! గొడిశెల రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. కుంభకోణంలోని పవిత్రమైన ఆలయాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దైవిక ఆశీర్వాదాలు పొందారు.రాజేశం గౌడ్ ,తన సతీమణి శ్యామల దేవితో కలిసి కుంభకోణంలోని చారిత్ర!!కఆది కుంభేశ్వర స్వామి ఆలయం,సోమేశ్వర స్వామి,సారంగపాణి స్వామి దేవాలయాన్ని!! దర్శించుకున్నారు. అనంతరం తిరుమంజరిలోని ప్రసి!!ద్ధకల్యాణ సుందరేశ్వర స్వామి!!అమ్మవారి సమేత ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ పర్యటన సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఏనుగు రాజేశం గౌడ్‌కు పవిత్రమై!! నగజ మాలతో ఆచారబద్ధంగా ఆశీర్వదించడం విశేషం. తమిళనాడు ప్రభు!!త్వప్రోటోకాల్!!నిబంధనల ప్రకారం ఆలయ అధికారులు ఆయనకు తగిన మర్యాదలు అందజేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.



## జగిత్యాల కోర్టు సంచలన తీర్పు

## గంజాయి విక్రేతకు 7 ఏళ్ల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గంజాయి పెంపకం,సేవించడం అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుజిల్లా ఎస్పీ అశోక్ కుమార్గంజాయి సాగు, సరఫరా ,విక్రయాలకు పాల్పడిన నిందితుడికి జగిత్యాల జిల్లా న్యాయస్థానం 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. వివరాలు ఇలా ఉన్నాయి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన మెస్రాం నాగనాథ్ 41,తన వ్యవసాయ భూమిలో సోయా, ప్రత్తి పంటల మధ్య రహస్యంగా గంజాయి సాగు చేసేవాడు. పండించిన గంజాయిని ఎండబెట్టి స్వయంగా వినియోగించడమే కాకుండా, యువతకు విక్రయించేవాడు.2023 నవంబర్ 07 న రాయికల్ పట్టణంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా,రాయికల్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుండి 1.5 కిలోల ఎండు గంజాయి,ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన 1వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ, నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష ఖరారు చేశారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,మత్తు పదార్థాల అక్రమ రవాణాపై రాజీ లేని పోరాటం చేస్తామని, ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్నా సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు తెలియజేయాలని కోరారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి రూరల్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్.ఐ అజయ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. మల్లేశం గౌడ్, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్, సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్ల రాజు నాయక్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ప్రత్యేకంగా అభినందించారు.

## అడ్వాంట గోల్డెన్ వండర్ మిర్చితో సిరుల పంట

### క్షేత్ర ప్రదర్శనలో రైతులకు అవగాహన

మహాదేవపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అడ్వాంట సీడ్స్ కంపెనీకి చెందిన గోల్డెన్ వండర్ మిర్చి రకం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన రైతు కొడవండ్ల నారాయణ తన పొలంలో సాగు చేసిన మిర్చి తోటలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది రైతులు తరలివచ్చారు.

**చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడి**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గోల్డెన్ వండర్ రకం అన్ని రకాల చీడపీడలను, ముఖ్యంగా నల్ల తామర పురుగు ఉధృతిని తట్టుకొని నిలబడిందని తోటను సందర్శించిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మొక్క ఏపుగా పెరగడమే కాకుండా, కాయ నాణ్యత, రంగు మరియు దిగుబడి ఆశాజనకంగా ఉందని వారు పేర్కొన్నారు.

**నాణ్యమైన విత్తనాలే రైతుకు శ్రీరామరక్ష...**

ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవడం ద్వారానే వ్యవసాయంలో లాభాలు గడించవచ్చని సూచించారు. అడ్వాంట వారి గోల్డెన్ వండర్ రకం తక్కువ పెట్టుబడితో రైతులకు మేలైన ఆదాయాన్ని అందిస్తుందని, పంట కాలం పూర్తయ్యే వరకు మొక్క దృఢంగా ఉంటుందని వివరించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను కంపెనీ ఎల్లప్పుడూ అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వాంట డిస్ట్రిబ్యూటర్లు కడార్ల శంకర్, కటకం అశోక్, మరియు డీలర్లు సంపత్, రాజకుమార్, రాజబాబు, రాకేష్ పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు తోట సమ్మయ్య, శ్రీకాంత్ రైతులకు క్షేత్రస్థాయిలో పంట విశిష్టతను వివరించారు.






## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

భీమారం, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాం శస్త్రచికిత్స కోసం అత్యవసరంగా రక్తం అవసరమయ్యింది. కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ ఛైర్మన్ నరేష్‌ను సంప్రదించగా ఆయన పిలుపుతో భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన యువ రైతు అడువాలా రమేష్ ముందుకొచ్చి రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందడంతో రాజాం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రమేష్‌ను ఫౌండేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## 32వ వార్డు ప్రజల దాహార్తి తీర్చాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



మిషన్ భగీరథ నీళ్లు రాక కోరుట్ల పట్టణ ప్రజలు, 32వ వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 32వ వార్డు ప్రజల దాహార్తి తీర్చాలని మున్సిపల్ కమీషనర్ను బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్ళు సప్లై చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. వచ్చే వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ ద్వారా పాత బోర్లు వేసినవి ఉన్నాయో, అవి నిరుపయోగంగా ఉన్నాయి వాటిల్లో బోర్లు దించి ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారించాలన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కోరుట్ల, ప్రభాతవార్త :




రాష్ట్ర స్థాయి పోటీలలో వెండి పతకం సాదించిన గురుకుల పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. కోరుట్ల పట్టణం లోని గల కల్లూరు రోడ్ లో వున్నా గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన సీఎం కప్ 2 ఎడిషన్ లో జరిగిన యోగ పోటీలలో మిక్విన్ అనే విద్యార్థి ద్వితీయ బహుమతి వెండి పథకం సాధించాడు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజులలో ఆరోగ్యాంగా ఉండాలంటే యోగ ఎంతో అవసరమని వారు అన్నారు. చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. కలెక్టర్ తో పాటు పిఈడి అజయ్, ప్రిన్సిపాల్ బండి బాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పరిశీలన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు చెందిన ఆదర్శనగర్ లో కల పట్టా భూమి సర్వే నెంబర్ 1492 (విస్తీర్ణం ఎ.317 గ్న.) స్థలము యందు గుర్తు తెలియని వ్యక్తులు వేసిన దారిని తొలగించి, కందకం తీశారు. ఈ సందర్భంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి, కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, మండల సర్వేయర్ కుమారస్వామి సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, చిట్యాల పద్మ, ఈవో ఎం . విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు ఐక్యంగా నిలుద్దాం

**ఆర్‌జీ-1 శాఖ సాధారణ సభలో పిలుపు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు రావాలని కార్మిక సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఆర్‌జీ-1 ప్రాంతంలోని జనక్ భవన్‌లో నిర్వహించిన ఆర్‌జీ-1 శాఖ సాధారణ సభలో ఈ మేరకు పలు తీర్మానాలు ఆమోదించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన సంఘ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ పర్క్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు, సొంత ఇంటి పథకం అమలు, వైద్య బోర్డు పునరుద్ధరణ వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో ఈ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని, కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండేళ్లు గడిచినా ప్రత్యర్థి సంఘం కార్మికుల సమస్యలను విస్మరించి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో తీసుకున్న నిర్ణయాలు కార్మిక లోకానికి అనుకూలంగా లేవని పేర్కొన్నారు. నిర్మాణ సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం తమ సంఘం చొరవతోనే మళ్లీ సమావేశం నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించి ఉద్యోగాల వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు, కాంట్రాక్టు కార్మికులకు బోనస్, రూ.1 కోటి ప్రమాద బీమా, అత్యాధునిక ఆసుపత్రి నిర్మాణం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయించామని చెప్పారు. సొంత ఇంటి పథకం, పర్క్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు వంటి హామీల అమలుపై ప్రభుత్వంతో విస్తృత చర్చలు జరిగాయని, త్వరలో సానుకూల నిర్ణయాలు వెలువడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు తమ సంఘాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు కచకాయల సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు స్థాయి నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారం నాడు పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు శ్రీకారం చుట్టారు. సుమారు 20 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు. అనంతరం 5 లక్షల వ్యయంతో పునరుద్ధరించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గ్రామాల్లో మౌలిక



వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములై పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు మార్చి 25 లోగా దరఖాస్తు చేయాలి

## -జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద రెసిడెన్షియల్ మరియు నాన్‌రెసిడెన్షియల్ విభాగాల్లో ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసేందుకు ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఎంపికైన రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్, భోజనం, దుస్తులు మరియు పుస్తకాల కోసం ఒక్కొక్కరికి రూ. 42 వేలు, అలాగే నాన్‌రెసిడెన్షియల్ విద్యార్థులకు ట్యూషన్ మరియు ఇతర వసతుల కోసం రూ. 28 వేల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు ఫారాల కోసం పెద్దపల్లిలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 25వ తేదీలోగా అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఛలో ఇల్లందు గోడపత్రిక ఆవిష్కరణ

బయ్యారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలు ఈ నెల 28న ఇల్లందులో జరుగనున్న నేపథ్యంలో గురువారం బయ్యారం మండలకేంద్రంలో సంబందిత గోడపత్రికను ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబునాయక్ ఆవిష్కరించారు. ఈ నెల 28న సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి, భారీ బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాల సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాల అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, మేధావులు, ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి ప్రకటించాలి

**హెల్త్ పథకంలో నిర్దిష్ట మొత్తం ప్రకటించాలి**

**టిఎస్ యూటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన టి ఎస్ యూటీఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిన పిఆర్సిని వెంటనే మంజూరు చేయాలన్నారు. బకాయిపడిన పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను కంట్రిబ్యూషన్ అమోంట్ ఫిక్స్‌ గా 1000 రూపాయలు మించకుండా ఉండాలని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ మొత్తము ప్రభుత్వం ఇతర అవసరాల కోసం వినియోగించకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోగల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ ఉపాధ్యక్షులు డాక్టర్ టి శ్రీనివాస్ కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరి జయంత్ కుమార్, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ (ఎఫ్ డబ్ల్యు ఎఫ్) వేముల శ్రీనివాస్, గడ్డల శ్రీధర్, పి వి ప్రసాద్ స్వర్ణలత, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గోపి, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) కింద అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుండి 60 ఏళ్ల లోపు వయసులో మరణిస్తే, ఆ కుటుంబానికి ఈ పథకం ద్వారా 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని ఆయన వివరించారు. అయితే, మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇతర ఎటువంటి ఆర్థిక సహాయాలు అంది ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత గల వారు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆపదలో ఉన్న పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ద్వారా విడుదల చేసిన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ నూగిళ్ల మల్లన్నను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆరెల్లి మల్లేష్ మాట్లాడుతూ పెద్దపల్లిని తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ దిశగా మార్చాలని మున్సిపల్ చైర్మన్ మల్లన్నను కోరారు. పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్‌లో మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో మల్లన్నను గురువారం కలిసి పూలబొకే అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లైసెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి పాల్గొని మున్సిపల్ చైర్మన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 5832 మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 801 హాజరు కాగా 133 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 98.3 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కోరుట్లలోని పి ఆర్ బి ఎం మరియు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్రాల్లో కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనైనా కూడా టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చునీ జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ గారు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### మెట్ పెల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పరీక్ష కేంద్రాలను పరిశీలన.

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా మెట్ పెల్లి,ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత గురువారం పరిశీలించారు.పరీక్షా కేందాలలో నిర్వహణ విధానం,ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మాట్లాడుతూ..విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు,తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

### రైసు మిల్లుల తనిఖీ..



ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, మెట్ పెల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామాల్లో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ బి ఎస్ లత గురువారం సందర్శించి,పలు రికార్డులను పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గడువు లోపల నిర్దేశించిన కోటాను పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.అలాగే 544 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ పరిశీలనలో మెట్ పల్లి తహసీల్దార్ నీత,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

---

## హుజురాబాద్ బిజెపి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపాలిటికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, 5గురు బిజెపి కౌన్సిలర్లు కోలుగురి సుమలత (10వ వార్డు), దామెర అనూష (20వ వార్డు), పంజాల మనోజ్ గౌడ్ (21వ వార్డు), తూర్పాటి లక్ష్మి దుర్గ (23వ వార్డు), కొండా ప్రశాంతి (25వ వార్డు)లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి కౌన్సిలర్ గా అధికారిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, డిపిఓ అశ్విని గాంధీ, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వినయ్, ప్రతాప రాజు, సుధీర్, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

**-- బిజెపి కౌన్సిలర్లకు జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అభినందన....**

హుజురాబాద్ మున్సిపాలిటీలో విజయం సాధించిన బిజెపి కౌన్సిలర్లకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం గళం విప్పాలని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు నల్ల సుమన్, అనురాగ్, మురళి, సుమన్, తిప్పబత్తిని రాజు, నరేందర్ రావు, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

## సర్పంచులను అవమానించిన డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్ లను సస్పెండ్ చేయాలి

**-- టిపిసిసి డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జి సంపత్**

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కాలేజీలో గత రెండు రోజులుగా సైదాపూర్, వీణవంక మండలాల 53 మంది నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణలో అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కించపరిచేలా ఉందని టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ తీవ్రంగా మండి పడ్డారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ... శిక్షణ పేరుతో మా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా సర్పంచులను అవమానపరిచే విధంగా ఒక నేరస్తులుగా, ఒక స్కూలు పిల్లలుగా, నిలిచోబెట్టిన డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపిడివో యాదగిరి సైదాపూర్, ఎంపిడివో రాజేశ్వరరావు ఇల్లంతకుంట, ఎంపీఓ సురేందర్ వీణవంక, గ్రామ సెక్రటరీ రేవంత్ రెడ్డి, స్వచ్ఛభారత్ రమేష్ లు కుర్చీలపై కూర్చొని సర్పంచులను నిలబెట్టడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, మా సర్పంచులను నిలబెట్టి, తాము మాత్రం కుర్చీల్లో కూర్చొని ఫోటోలకు ఫోజులిస్తూ అహంకారాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. పోలీసులు నేరస్తులను మీడియా ముందు ఎలాగైతే నిలబెట్టి ఫోటోలు తీస్తారో, అదే విధంగా నూతన సర్పంచులను



నిలబెట్టి ఫోటోలు దిగడం వారిని అవమానించడమేనని తిప్పారపు సంపత్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులను అవమానపరిచిన సదరు అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మా సర్పంచులను అవమానించిన ఈ అధికారుల పై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి, మా మహిళ సర్పంచులను అవమానించినందుకు మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకి ఫిర్యాదు చేస్తాము అని, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వివిధ పార్టీల సర్పంచులను అవమానించిన ఘటనను జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని వారి పై సస్పెన్షన్ వేటు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడీ రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సందీప్ పాల్గొన్నారు.

---

## వార్డు అభివృద్ధి కోసం కృషి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

వార్డు అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామని 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం 11వ వార్డులోని సంఘం హాస్పిటల్ వెనక డ్రైనేజీలలోని పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో తీయించారు. మున్సిపల్ నిధుల నుండి వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు.



---

# మెట్‌పల్లి వార్త

## హైకోర్టు న్యాయమూర్తిని కలసిన మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:





మెట్ పల్లిలో అదనపు కోర్టు మంజూరి చేయాలని కోరుతూ మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తి యార రేణుక,హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ యస్.గోవర్ధన్ రెడ్డి లని గురువారం కలిసి వినతిపత్రం అందచేశారు. ప్రస్తుతం మెట్ పల్లి కోర్టులో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం అదనపు కోర్టు అవసరం ఉందని జిల్లా పోర్ట్ పోలియో జడ్జికి, రిజిస్ట్రార్ జనరల్ కి వినతిపత్రం అందించినట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి తెలిపారు.అదనపు కోర్టుల ఏర్పాటు కోసం ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని,మీ డిమాండ్ ని ప్రభుత్వం దృష్టిలో పెడతామని వారు హామీ ఇచ్చినట్టు మోహన్ రెడ్డి తెలిపారు.ఆయన వెంట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,హైకోర్టు న్యాయవాది అల్లూరి దివాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు తప్పవు

**ఎస్ ఐ అనిల్ కుమార్**



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్ ఐ అనిల్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాలలో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో పాటుగా గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,బైక్ లకు బారీ శబ్దం వచ్చే సైలెన్సర్ పెట్టి తిరుగుతున్న వ్యక్తులను, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న వారిని బైకుల తో పాటుగా పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ లు డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బైక్ లకు బారీ శబ్దం వచ్చే సైలెన్సర్ పెట్టి తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్లాపూర్ ఎస్సై అనిల్ గారు హెచ్చరించారు.

## జాబ్ మేళలో 23 మంది విద్యార్థుల ఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 23 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వివిఎల్ఆర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా, హానర్ ల్యాబ్, శోధన ల్యాబ్ కు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూ లు నిర్వహించి ఎంపిక చేసుకున్నట్లు వివరించారు. ఇంటర్వ్యూలకు 45 మంది విద్యార్థులు హాజరు కాగా, 23 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

## మృతురాలి దహన సంస్కారాలకు సర్పంచ్ సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన సబ్బెర బాలవ్వ గురువారం ఉదయం మరణించగా దహన కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మారెడ్డి 5 వేల రూపాయల నగదు అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం నగదు అందించారు. ఈ కార్యక్రమంలోఆరె కొమురయ్య, అలువాల రాజేశం, వార్డు సభ్యురాలు లాస్య, యాదవ సంఘము అధ్యక్షులు అలువాల ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, శ్రీను, సబ్బెర ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశం.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, మండల కాంగ్రెస్ నేతలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారున్ని, కార్యక్రమ అతిధులను స్థానిక కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మకూరి జ్యోతి అనిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు పేపర్ ట్రానిక్స్ కిట్టుల పంపిణీ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

అగస్త్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులకు గురువారము ట్రానిక్స్ కిట్టులను పంపిణీ చేశారు. రూపాయలు 500 విలువచేసే ఒక్కొక్క కిట్టు వంద మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ 50 వేల విలువగల కిట్లను విద్యార్థులకు అందజేయడం మూలంగా ప్రాజెక్టుల రూపకల్పనలో విద్యార్థులకు కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కిట్ల ద్వారా పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందించడానికి ఉపయోగపడతాయని కిట్లు పంపిణీ చేసిన అగస్త్య ఫౌండేషన్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్స్ ఉల్లెందుల నందిని, గొర్రె మేఘన, ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్, మారేపల్లి రాజు, గుడికాడి కొమరయ్య, శనిగరం నారాయణ, జడల విజయ శ్రీ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ పథకాలను వినియోగించుకోవాలి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



భారత ప్రభుత్వం తపాలా శాఖ నిర్వహిస్తున్న పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా రెగ్యులర్ సేవింగ్ ఖాతా, సేవింగ్స్ బ్యాంకు ప్రీమియం ఖాతా, గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి ఖాతా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్, అమరగొండ ప్రభుదాస్, మూర్తి మైపాల్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామంలో మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పది లక్షల రూపాయలతో మహిళా సంఘం భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న, జిల్లెల్ల ఉప సర్పంచ్ కర్ణాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు..



## కేటీఆర్ విష ప్రచారం మానుకోవాలి

.తంగళ్ళపల్లి లో, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల కాంగ్రెస్ నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కేటీఆర్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందు అని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ పాలన లో పెరిగిన అహంకార దోపిడీ నీ ప్రజల సమక్షంలో ఎండగట్టినం అని అన్నారు. 116 మున్సిపాలిటీలలో 97 మునిసిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేశం అని అన్నారు. సిరిసిల్ల లో మెరుగైన స్తానం లో కాంగ్రెస్ ఉంది అని అన్నారు. మందు డబ్బులు పంచనని గొప్పలు చెప్పి ఏమ్మల్యే గా గెలిచినా వ్యక్తివి నువ్వు కాదా కేటీఆర్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల చెత మన్ననలు పొందుతుంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై విషం చీమ్మే కార్యక్రమాలకు కేటీఆర్ చెప్పుచేతల్లో ఉండే కొందరు మూర్ఖులు పునుకున్నారు అని ఆరోపించారు. పదేళ్ల అదికారములో ఉండి సిరిసిల్లకు చేసిందేమి ఏం లేదు అని అన్నారు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీపై విషపు రాతలు రాపిస్తే చూస్తూ ఊరుకోనే ప్రశక్తే లేదు అని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ, నాయకులు, లింగాల భూపతి, కటకం రాజశేఖర్, బైరినేని రాము, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మునిగల రాజు, గదగోని సాగర్, తిరుపతి రెడ్డి, పొన్నాల పరుశురాం, అరెపల్లి బాలు, ఎగుర్ల ప్రశాంత్, బండి పరుశురాం, ఉపసర్పంచ్ బాను, ఎడ్ల తిరుపతి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, గనది కిషన్, పయ్యావుల శ్రీనివాస్, చిలుక శ్రీను తదితరులు పాల్గొన్నారు..



# సిరిసిల్ల వార్త

## ఘనంగా గునుగుపూలు పుస్తకావిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి "గునుగుపూలు" పుస్తక ఆవిష్కరణ గురువారము ఘనంగా జరిగింది. పుస్తకం లింగన్నపేట పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల కవితలను ప్రశంసించారు. కవులు సమాజాన్ని మేలుకొలిపి, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగే సబ్బు వంటిది కవిత్వం అని అన్నారు. కార్యక్రమంలో బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు, వాసరవేని పరుశరాములు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు, బాల సాహిత్యవేత గరిపల్లి అశోక్ లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కవిత పుస్తక సంపాదకులు పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు, ముత్యాల నరేందర్, కాలువ రాజయ్య, పుస్తక సమీక్ష చేసిన పర్స రిషిక లను ఈ సందర్భంగా అభినందించారు.

## విజేతలకు విద్యాధికారి అభినందన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి స్పెల్ బీ మరియు పద్యాల పోటీ ల విజేతలను విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్య అందుతుందని సూచించారు. స్పెల్ బీ లోప్రథమ బహుమతి ఎంపిపిఎస్ గాలిపెల్లి, ద్వితీయ బహుమతి ఎంపిపిఎస్ ముస్కానిపేట, తృతీయ బహుమతి ఎంపిపిఎస్ పెద్దలింగాపూర్, ఎంపిపిఎస్ జంగారెడ్డిపల్లి విద్యార్థులు గెలుపొందారు. పద్యాలపోటీలోప్రథమ బహుమతి కందికట్కూర్ ఆరుషా, ద్వితీయ బహుమతి శ్యాం కుమార్, తృతీయ బహుమతి బిందుశ్రీ గెలుపొందారు. ఈ కార్యక్రమంలోకాంప్లెక్స్ హెచ్ఎమ్ ప్రేమలత, సందీప్ రెడ్డి, బాలగౌడ్, రామంలింగారెడ్డి, రవీందర్ రెడ్డి, బ్రహ్మం, రాజు, రమేష్ మరియు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ అవార్డు పొందిన పాక్స్ పోత్గల్

ముస్తాబాద్ ప్రభాత వార్త

...నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యములో నిర్వహించిన రీజనల్ అవార్డ్స్ పర్ కో ఆపరేటివ్ ఎక్సలెన్స్ అండ్ మెరిట్ 2025 సంవత్సరానికి పాక్స్ పోతూగల్ కు ప్రథమ అవార్డు లభించింది. పోతుగల్ పాక్స్ సీఈఓ జంగ కృష్ణ చేతుల మీదుగా గురువారం రోజు ఈ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్సిడిసి డైరెక్టర్ శార్దుల్ జాదవ్, టీజీక్యాబ్ ఎండీ కృష్ణ, సెక్రటరీ సురేంద్ర మోహన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహలు వద్దు

**ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం జారీ చేయబోయే డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈరోజు ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్ల బండి సావిత్రి మోహన్ రెడ్డిస్కూల్ అసిస్టెంట్ (సోషల్) గారి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు. అదేవిధంగా సర్వీసు రూల్స్ కు త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం



శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉద్యమిస్తామని అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలని వారు అన్నారు అనంతరం సావిత్రి సేవలను కొనియాడారు సావిత్రి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలలో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ ఈషా, గౌతమ స్కూల్ వారి పవర్ ప్లే 2026 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొని స్పోర్ట్స్ మీట్ జెండా ఆవిష్కరణ చేసి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిజగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య తో పాటు క్రీడలు చాలా ముఖ్యం.గ్రౌండ్ లో ఆడాల్సిన పిల్లలు ఫోన్ లో గేమ్స్ ఆడుతున్నారు.16 ఏండ్ల వయసు వరకు పిల్లలకు సోషల్ మీడియా అకౌంట్స్ నిషేధించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అని తెలిపింది.తల్లి దండ్రులు పిల్లలను క్రీడ వైపు ప్రోత్సహించాలి అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం ప్రశాంత కల్పిస్తాయి అని పోటీ తత్వం పెంపొందిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఇ ఓ రాము,కౌన్సిలర్ చీటి లక్ష్మీ నారాయణ, ఐ ఎం ఎ ప్రధాన కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాస్,కోశాధికారి డా. సుధీర్ ,నాయకులు కొలగాని సత్యం, కరస్పాండెంట్ కంది అన్నపూర్ణకైలాసం, విద్యార్థులు,తల్లిదండ్రులు.తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షకు బలియైన రెండు నెలల పసికందు

**పసిపాప మృతిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నివాళులు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న అమానవీయ ఘటనపై ఎమ్మార్పీఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కుల వివక్ష కారణంగా రెండు నెలల పసికందు మరణించడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మృతి చెందిన పసిపాప చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ రజక కుటుంబానికి చెందిన చంద్రకళ తన కుటుంబంతో కలిసి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లగా, అగ్రకులానికి చెందిన కొందరు వ్యక్తులు వారిని అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. దర్శన టికెట్ సాకుతో గొడవకు దిగి, రెండు నెలల పసిపాపను కాలితో తొక్కడం వల్లే ఆ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని ఆయన ఆరోపించారు. నిందితులపై కేవలం వివక్ష కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలి.బాధితులకు ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం ప్రకటించి, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి కుల వివక్ష ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలను అమలు చేయాలి.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని గంగారాం పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు ధుమాల గంగారం మాదిగ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాది జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు శనిగారపు కాంతక్క మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుమల మల గంగాధర్ మాదిగ జిల్లా నాయకులు నక్క సతీష్ మాదిగ. ఎమ్మార్పీ జిల్లా కార్యదర్శి సంగపు ముత్తు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు దయ్యాల హనుమంత్ మాదిగ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారం దివాకర్ మాదిగ నియోజవర్గ కో ఇన్చార్జ్ పొడేటి సునీల్ మాదిగ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మోతె సుధాకర్ మాదిగ గంగాధర మధుసూదన్ మాదిగ తిరుపతి మాదిగ నరసయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న జిల్లా తొలి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ రఘురాములకోట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లా తొలి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ,పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్,అరె రాజన్న, అది రెడ్డి,అరె శేఖర్,మల్లేశం,రాజేందర్,రాజ శేఖర్,రంజిత్, మహేష్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీర్‌పూర్ సూర్య పబ్లిక్ స్కూల్ లో బ్రెయిన్ బ్లూ ప్రోగ్రాం స్టూడెంట్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్

బీర్‌పూర్ ప్రభాత వార్త:








జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ లో బ్రెయిన్ బ్లూ ప్రోగ్రాం స్టూడెంట్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను, సృజనాత్మకతను మరియు ఆలోచనా శక్తిని అద్భుతంగా ప్రదర్శించారు. ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో సైన్స్, మ్యాథ్స్, సోషల్, ఇంగ్లీష్ మరియు ఆర్ట్ క్రాఫ్ట్ వంటి విభాగాలలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన మోడల్స్ మరియు ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్ట్‌లో విద్యార్థుల కృషి, సృజనాత్మకత మరియు లోతైన అవగాహన స్పష్టంగా కనిపించింది. కార్యక్రమాన్ని ఉద్దేశించిప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,బ్రెయిన్ బ్లూ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతున్నాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖ అధికారి సిరిపద నాగభూషణం , సబ్ ఇన్స్పెక్టర్ రాజు మరియు బీర్పూర్ గ్రామ సర్పంచ్ హరీష్ నరసింహుల పల్లె సర్పంచ్ సుశీన్ సృజన లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల ప్రదర్శనలను చూసి తల్లిదండ్రులు , అతిథులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణపై ప్రశంసలు వర్షం కురిపించారు. సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అత్యుత్తమ దాన్యమైన విద్యాబోధనలు సూర్య పబ్లిక్ స్కూల్లో నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులను మధ్య క్రమశిక్షణతో ఉత్తములుగా తీర్చిదిద్దడానికి వారిలోని సృజనాత్మకను వెలికితీయడానికి సూర్య పబ్లిక్ స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.కార్యక్రమం అనంతరం స్టేజ్ ప్రదర్శనలు మరియు బహుమతి ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీలు



### పోస్టర్ ఆవిష్కరించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకమని, విద్యార్థులు తమ అభిప్రాయాలను రాజ్యాంగబద్ధంగా, నిర్భయంగా వ్యక్తపరచాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఖివికసిత్ భారత్ 2026ఖిలో భాగంగా కరీంనగర్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీల పోస్టర్‌ను ఆయన కరీంనగర్ లో ఆవిష్కరించారు.ఈ ఏడాది పోటీలకు 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ అనే అంశాన్ని ఎంచుకున్నట్లు పేర్కొన్నారు.18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు.తెలుగు, హిందీ లేదా ఆంగ్ల భాషల్లో ఏదో ఒక దానిని ఎంచుకుని, గరిష్టంగా 3 నిమిషాల పాటు ప్రసంగించే అవకాశం ఉంటుందనీ తెలిపారు.ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ పోటీల వివరాలను వెల్లడించారు.28 ఫిబ్రవరి 2026న ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 వరకు ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల, కరీంనగర్ (ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో) పోటీలు జరుగుతాయన్నారు.ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే విద్యార్థులు ముందుగా ఖిమై భారత్ఖి పోర్టల్ లో వికసిత్ భారత్ ఈవెంట్ కింద తమ పేర్లను నమోదు చేసుకోవాలని అ సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారనీ పేర్కొన్నారు.




# భగవతిలో వైభవంగా ఎడ్వైట్ 2026 వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



నగరంలోని ప్రముఖ విద్యాసంస్థ భగవతి స్కూల్‌లో ఎడ్వైట్ 2026 కార్యక్రమం రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 25, 26) ఘనంగా నిర్వహించబడింది. మినీ వార్షికోత్సవం,తల్లిదండ్రుల అవగాహన సదస్సు నిర్వహించారు.పాఠశాల చైర్మన్ బి. రమణారావు,కరస్పాండెంట్ శ్రీమతి బి. విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ రమణారావు తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు.పిల్లల్లో కేవలం మార్కుల కంటే విశ్లేషణాత్మక ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యమన్నారు.విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవడినప్పుడే విద్యార్థి పరిపూర్ణ మానవుడిగా ఎదుగుతాడన్నారు.పిల్లల భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు అతిగా ఆశించకుండా, వారి సహజ నైపుణ్యాలను గుర్తించాలని కోరారు.అకాడమిక్ డైరెక్టర్ సి. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల,తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉంటేనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు, బోధనా పద్ధతులపై ఆయన విలువైన సమాచారాన్ని అందించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, రాత్రింబవళ్ల కష్టపడిన ఉపాధ్యాయులకు,సిబ్బందికి, చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.

# అల్ఫోర్స్‌లో క్యాంపస్ డ్రైవ్

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ,పీజీ కాలేజీలో నిర్వహించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ఘనంగా గురువారం ముగిసింది. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1200 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.టీసీఎస్ టాలెంట్ అక్విజిషన్ విభాగం ప్రతినిధులు వేములపల్లి సీతాల్, శ్రేయా చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఐటీ రంగంలో ప్రస్తుత అవకాశాలు, ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాలు,ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానంపై విద్యార్థినీలకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రాంతీయ సమన్వయకర్తలు గంగ ప్రసాద్ (కరీంనగర్), సాయి కుమార్ (మంచిర్యాల), శ్రీధర్ (రాజన్న సిరిసిల్ల) పాల్గొని, గ్రామీణ ప్రాంత విద్యార్థినులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా అద్భుతమైన కెరీర్‌ను ఎలా నిర్మించుకోవచ్చో వివరించారు.కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం అల్ఫోర్స్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో డ్రైవ్‌లు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కళాశాలలో విజయవంతంగా ఆన్‌లైన్ సీపీటీ నిర్వహించారు.పరీక్షలో ఉత్తీర్ణులై, షార్ట్ లిస్ట్ అయిన విద్యార్థులకు నేరుగా ఇమెయిల్ ద్వారా సమాచారం అందుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ అవగాహన

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిగురుమామిడి మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి పృథ్వీధర్ గౌడ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల గురించి గురువారం రోజున విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,చిన్న పిల్లలకు, మేజర్ కానీ వాళ్లకు వాహనాలు ఇచ్చినా, వారు వాహనాలు నడిపినా వారి తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని తెలియజేశారు. విద్యార్థులందరు మంచి ప్రవర్తనను అలవరుచుకుంటు,బాగా చదువుకుంటూ,నిత్యం వ్యాయామం చేయాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంనకు అనూహ్య స్పందన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో గురువారం రోజున నిర్వహించిన మేగా ఉచిత మెడికల్ క్యాంప్ గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ప్రత్యేక డాక్టర్స్ చెవి, ముక్కు, గొంతు,పిల్లల డాక్టర్, గుండె,ఇసిజి, ఆర్తో కు సంబదించినది డాక్టర్స్ గ్రామ ప్రజలు 210 మంది వరకు ఓపి రాయించుకొని వారికి ఉన్న ఆరోగ్య సమస్యలు చెప్పుకుంటూ రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా :శివగ్ని జైశ్వాల్, శివనిరెడ్డి, అరవింద్, ఎ ఎన్ ఎమ్ హేమలత, స్వాతి, రాణి, మంజుల, ఆశా వర్కర్స్ పుష్పలత, సునీత, రాజేశ్వరి, ఉపసర్పంచ్ పూదరి పర్శరములు, వార్డ్ సభ్యులు మునిందర్, జగన్,పర్షరములు, శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కమిషన్ ఇస్తేనే. చెక్కుల మంజూరు

### మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్: ప్రభాతవార్త:



సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులకు అందాలంటే కమిషన్ ఇస్తేనే అందుతున్నాయని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. మానకొండూర్ మండల కేంద్రంలో గురువారం గడి మహాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు అందజేసే వారమని గుర్తు చేశారు.ఇప్పుడు లబ్ధిదారులకు చెక్కులు రావాలంటే కమిషన్ ముడితేనే మంజూరు అవుతున్నాయని ఆరోపించారు .నియోజకవర్గంలోని ఇల్లంతకుంట,బెజ్జంకి, తిమ్మాపూర్,శంకరపట్నం మండలాల్లో చెక్కుల జారీలో అవకతవకలు జరిగాయన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల అవినీతిని బయట పెట్టినందుకు తన ఇంటిపై రాళ్ళ దాడి చేశారని రసమయి గుర్తు చేశారు.రైతులకు రైతు బంధు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయిందన్నారు.రైతులకు యూరియా దొరకక గోస పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్,నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్,రాఘవాపూర్ సర్పంచ్ వెన్న అనిల్ కుమార్,నెల్లి మురళి,గుర్రం కిరణ్ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనె సల్మాన్ రాజుకు చైర్మెన్ పదవి ఇవ్వాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన గోనె సాల్మన్ రాజ్ కు నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని జిల్లాకు చెందిన పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు..జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ తిమోతి జయరాజు,పాస్టర్ దయాకర్, గిద్యోన్, సల్మాన్ రాజ్,కన్నం జాన్ కుమార్, సత్యానందములు ఆ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ క్రిస్టియన్ వర్గానికి చెందిన గోనె సల్మాన్ రాజుకు ప్రభుత్వ నామిటెడ్ చైర్మన్ పోస్ట్, వైస్ ఛైర్మెన్, డైరెక్టర్ల పోస్టులు క్రిస్టియన్లకు ఇవ్వాలని వారు కోరారు. గోనే సల్మాన్ రాజ్ 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వివిధ హెదాలో పని చేశారని తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### గోదావరిఖని పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో 5 ఇంక్లైన్ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, రాజయ్య పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే పోలీసుల ఆకాంక్ష అని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కేవలం ప్రాణనష్టమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం తాగితే వాహనం నడపకండి – సురక్షితంగా ఇంటికి చేరండి అని ఆయన పిలుపునిచ్చారు.



# హుజూరాబాద్ వార్త

## విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రాజేంద్రం...**

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేంద్రం అన్నారు. గురువారం కళాశాలలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ అధ్యక్షతన టాస్క్ (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్),నాంది సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మహేంద్రా ప్రెడ్ క్లాస్ రూమ్ సాఫ్ట్ స్కిల్స్ పై మూడు రోజుల శిక్షణ తరగతుల ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఏరంగంలోనైనా విజయం సాధించడానికి సాఫ్ట్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. శిక్షణ తరగతులు నిర్వహంచడానికి నాంది ఫౌండేషన్ నుండి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ చిరంజీవి వచ్చారని, విద్యార్థులు ఈ శిక్షణా తరగతులకు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాయకులు సీ.రాజ్ కుమార్ , డా.కె.మాధవి మాట్లాడుతూ.. ఉద్యోగాలు సాధించటంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యత



గూర్చి వివరించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రధాన పాత్ర వహిస్తాయని అన్నారు. ఈ కార్య క్రమంలో టీఎస్ కే సీ మెంటర్ శ్రీకాంత్ , అధ్యాపకులు డా. శ్యామల, శ్రీనివాస్, డాక్టర్ ఇ.రవి, మమత, సాయికుమార్, ప్రశాంత్ , డాక్టర్ రవిప్రకాష్ , డాక్టర్ సుష్మా ,అరుణ్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయాలు

**మద్యం దుకాణ దారులకు అండగా నిలుస్తున్న అధికారులు.**



**వీణ వంక,ప్రభాత వార్త:** వీణ వంక మండలం లోని మద్యం దుకాణ దారులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయించడంతో ,పరోక్షంగా మా పై భారం పడుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. వీణ వంక మండల కేంద్రంలో రెండు దుకాణాలు, మండలములోని చల్లూరు లో రెండు దుకాణాలకు గత సంవత్సరం డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వేలం పాటలో, దుకాణాలను దక్కించుకున్న దుకాణ యజమానులు అధిక లాభార్జనే ద్యేయంగా యజమానులు సిండికేట్ మారి పావు సీసాలు అదనంగా 10 రూపాయలు,1/2 లీటరు లు 20 రూపాయలు,ఫుల్ బాటిల్ కు 60 రూపాయల చొప్పున అసలే అనుమతి లేని బెల్ట్ షాపులకు అమ్మి సొమ్ము కొంటున్నారని అంటున్నారు. మద్యం దుకానాలను తనికి చే సే టాస్క్ ఫోర్స్,సర్కిల్ ఎక్సైజ్ అధికారులు నెల నెల మామూళ్లు దండుకుని వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని అంటున్నారు.దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే మాపై భారం పడుతుందని మద్యం ప్రియులు అంటున్నారు.వెంటనే మద్యం షాపుల యజమానులు అధిక ధరలు తగ్గించినట్లయితే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.దీని పై ఎక్సైజ్ సి ఐ నీ సెల్ ఫోన్ లో వివరణ కోరగా స్పందించలేదు.

## మృతుడి కుటుంబానికి అండగా స్నేహ సేవ ఫౌండేషన్

**కమలాపూర్: ప్రభాతవార్త.**



కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో ఇటీవలే వేల్పుల ఓదెలు గుండెపోటుతో మరణించాడు. స్నేహ సేవ ఫౌండేషన్ సభ్యులుగురువారం ఓదెలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగాఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం, 5000 రూపాయలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ కోడిగూటి చేరాలు, మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనగాని సుమన్, తొగరి హనుమయ్య, మాటూరి రమణచారి, కాండ్రగుల ప్రసాద్, కన్నెబోయిన కిరణ్ యాదవ్, దొబ్బెట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన

**కమలాపూర్: ప్రభాత వార్త.**

గురువారం కమలాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణరావు పాల్గొన్నారు.కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ యుగేందర్ చంద్రారెడ్డి, శివకుమార్, శ్రీనాథ్ రెడ్డి మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తులకు శుభాన్ని, శాంతిని కలిగిస్తుందని భావిస్తున్నారు.ఈ సందర్భంగా తక్కలపల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ, ఆలయంలో జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ ప్రజలకు శుభాన్ని కలిగిస్తుందని, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, ఆలయ కమిటీ సభ్యులకు, భక్తులకు తమ



కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆలయంలో జరిగిన ఈ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించి, శ్రీ రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కమలాపూర్ మండల ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ

**సైన్స్ ల్యాబ్,లైబ్రరీ ప్రారంభోత్సవం.**



**వీణ వంక, ప్రభాత వార్త:** వీణవంక మండలము లో నీ ఎలబాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్ధలతో ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థుల సహకారంతో సరస్వతి నూతన విగ్రహ ప్రతిష్ఠ గురువారం జరిగింది.పాఠశాలలో నూతనంగా పి స్టా ఫౌండేషన్ టెక్సాస్ అమెరికా వారి ఒక లక్ష 90 వేలు, దో నపాటి సూర్యమ్మ. వీరా రెడ్డి 70 లతో రెనెవేట్ చేయగా దీనికి ముఖ్య అతిథిలుగా డైట్ ప్రిన్సిపాల్ మొండయ్య,ఎం .కొండల్ రెడ్డి లు ప్రారంభించారు.అనంతరం పిల్లల చేత ,వారి తల్లి దండ్రులకు పాద పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.విద్యార్థులు చేసిన ఆట ,పాటలు అందరినీ అలరింపజేశాయి.ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన, ప్రధానోపాధ్యాయుడు ఎం.అంజి రెడ్డి,ఉపాధ్యాయులు కడవేరుగు సత్యం,పావని,సతీష్ కుమార్,బల్బీర్ సింగ్,మహేందర్,నర్సింహ రెడ్డి ,వార్డ్ సభ్యులు,పాఠశాల కమిటీ చైర్మన్,గ్రామస్థుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

జమ్మికుంట పట్టణంలోని ఎంపీ ఆర్ గార్డెన్ లో గురువారం స్థానిక మహతి షుమార్ట్ యజమాని సతీష్ కుమార్ కుమార్తె వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) హాజరై నూతన వధువు వరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యంసాని సురేష్,అత్యుత్, శ్రావణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## టెట్రాలో ముందస్తుగా సైన్స్ ఫెయిర్

**-- పాల్గొన్న ఏసిపి**



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రాన్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అందరిని ఆకట్టుకుంది. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తు గా సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ప్రారంభించి పిల్లలతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, సైన్స్ తో మన జీవితాలు మారుతాయని అన్నారు. కాగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం, వ్యవసాయం, విపత్తులు, గ్రీన్ ఎనర్జీ, వేస్ట్ మేనేజ్ మెంట్, ఆరోగ్యం, పరిశుభ్రత, సైన్స్, టెక్నాలజీ, అభాకస్, గణిత ఉపకరణాలు తదితర అంశాల పై పిల్లలు తయారు చేసిన అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టెట్రా డైరెక్టర్ ముచ్చ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కోరెం సంజీవ రెడ్డి, కేతిరి సంపత్ రెడ్డి, తిప్పర్తి రమణా రెడ్డి, సుంకిశాల సంతోష్ రావు, మాడ రాజిరెడ్డి, పాఠశాల అడ్వయిజర్ కడవెరుగు సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఇంజమూరి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పత్తి క్వింటాల్ గరిష్ట ధర రూ 7600



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు గురువారం కాటన్ విడి పత్తి 206 క్వింటాళ్లు 25 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకు వచ్చారు. గరిష్ట ధర రూ 7600 మోడల్ ధర రూ 7300 కనిష్ట ధర రూ 6900 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఎన్ రాజా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ సర్కార్

గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు 23,27,697/- లక్షల రూపాయలు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద,మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలుస్తున్నాయని అన్నారు.మహిళల సాధికారతకు ఇవి దోహదపడుతున్నాయని,ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.సంక్షేమ పథకాలలో ముందున్నామని ఉచిత బస్సు,రైతులకు సన్న వడ్లకు బోనసు, నిరుపేదలకు వైద్యంకు ఎటీసీలు, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేవిధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,పాకాల అనూష,దండే వెంకటేశ్వర్లు,నాంపల్లి సంపత్ కుమార్,పుల్లూరి ప్రశాంతి వేణు గోపాల్ రావు,పెంట కావేరి కిషోర్, మెండ తిరుపతి,మచ్చ అరుణ యాదగిరి,ఉప సర్పంచులు కొప్పుల మహేష్,జె కె యాదవ్,తొంటి మధుకర్,అధికారులు తహసిల్దార్ సిరిపురం గిరి,ఎంపీఓ శేషయ్య సూరి,ఆర్ఐ భవాని ప్రసాద్,నాయకుల కొమ్మ పోశాలు, బొజ్జ శ్రీనివాస్,లోక జలపతి రెడ్డి, బండి స్వామి,మానుమండ్ల శ్రీనివాస్,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కార్పొరేటర్లకు ఘనంగా ఆత్మీయ సన్మానం

లక్ష్మీపురం యు.పి.హెచ్.సి సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు గురువారం ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ స్వరూప సతీష్, 22వ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి శంకర్ లు ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారిని గౌరవపూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని కొనియాడారు. లక్ష్మీపురం యు.పి.హెచ్.సి అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, మౌలిక వసతుల కల్పనలో ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మాణికేశ్వర రెడ్డి, సూపర్‌వైజర్లు పారిజాతం, తిరుపతి, స్టాఫ్ నర్స్ అనూష, ఫార్మసిస్ట్ శ్రవణ్, అకౌంటెంట్ ప్రత్యూష పాల్గొన్నారు. వీరితో పాటు ఏఎన్ఎంలు ప్రభావతి, విమల, రాధ, సారక్క, శ్రీమతి, ఆశా కార్యకర్తలు మరియు కొమురయ్య, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి కార్యక్రమంతో విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'శక్తి' కార్యక్రమ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని పెంపొందించేందుకు చేపట్టిన 'శక్తి' కార్యక్రమం జిల్లాలో అద్భుత ఫలితాలను ఇస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాకుండా, వారి విద్యా ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపడ్డాయని కలెక్టర్ వెల్లడించారు.కేవలం పాఠాలు బోధించడమే కాకుండా, విద్యార్థుల పట్ల ప్రేమ, ఆదరణ చూపిస్తే వారు ఉన్నత శిఖరాలను



అధిరోహిస్తారని, ఆ దిశగా ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లా విద్యావ్యవస్థలో మరిన్ని విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పి.ఎం. షేక్, జి.సి.డి.ఓ కవిత, వివిధ మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏఐటియుసిలో చేరిన కార్మికులు

సి.ఎస్.పి వన్ ఇంచార్జీగా కే. వెంకటేష్ నియామకం

గోదావరిఖని,ప్రభాత వార్త:

సింగరేణిలో మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాల జీవో ప్రకారం బి కేటగిరి వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఈ మేరకు యాజమాన్యాన్ని కోరారు.సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే-1 సి.ఎస్.పి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గురువారం ఏఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వేతనాల పెంపు, శాశ్వతీకరణ హామీలు అమలు కాలేదని విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే కేంద్ర జీవో ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని కార్మికులకు ప్రస్తుతం సి కేటగిరి వేతనాలు చెల్లిస్తున్నారని, బదులుగా బి కేటగిరి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఇటీవల కొత్తగూడెంలో డైరెక్టర్ (ఆపరేషన్స్)కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. మార్చిలో జరిగే యాజమాన్య సమావేశంలో సమస్యను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.రాష్ట్రంలో మంచిర్యాల, రామగుండం, కొత్తగూడెం మున్సిపాలిటీలు కార్పొరేషన్లుగా మారిన నేపథ్యంలో బి కేటగిరి వేతనాలు అమలు చేయాలని కోరారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.674, సెమీస్కిల్డ్‌కు రూ.760, స్కిల్డ్‌కు రూ.893, హైలీ స్కిల్డ్‌కు రూ.981, సెక్యూరిటీ గార్డులకు రూ.893 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.యూనియన్ ఆర్జీ-1 అధ్యక్షుడు ఎం.ఎ. గౌస్ మాట్లాడుతూ సి.ఎస్.పి-1లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అవసరమైన పనిముట్లు, బూట్లు, గ్లౌజులు, తువాలు వంటి రక్షణ సామగ్రి అందించాలని కోరారు. ఈ సందర్భంగా సి.ఎస్.పి-1 కాంట్రాక్టు వర్కర్స్ ఏఐటియుసి ఇంచార్జీగా కే. వెంకటేష్‌ను నియమించారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు రంగు శ్రీను, బి. సమ్మయ్య, జానిమియా తదితరులు పాల్గొన్నారు.



## వెల్లివిరిసిన దాతృత్వం

పెళ్లి పందిరిలో పేద కుటుంబానికి అండ

అఖిల వివాహానికి నాంపల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక పేద కుటుంబానికి అండగా నిలిచే సేవా కార్యక్రమం జరిగింది.గ్రామానికి చెందిన అడ్డగుంట గౌతమి చంద్రయ్యల కుమార్తె అఖిల వివాహమునకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాంపల్లి స్వామి హాజరై, పెళ్లి పందిరిలోనే రూ. 5016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తమవంతు సాయంగా అండగా నిలిచిన స్వామికి అఖిల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,మాజీ సర్పంచ్ గొడిసెల రవి,వార్డు సభ్యుడు అడ్డగుంట కుమార్,ఫౌండేషన్ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.పేద ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో 25వ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదవ కాలనీకి చెందిన సురిమిండ్ల నయన్ (29) అనే యువకుడు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన జరిగింది.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని తారుపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజనవేన స్వరూప, అంగన్వాడీ టీచర్లు శ్రావణి, రాజమణి, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్త రాధ గర్భిణులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు

## బంకులో కల్తీ డీజిల్...

గొడవకు దిగిన రైతులు

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త



మండలంలోని వేన్నంపల్లి గ్రామ శివారులో ఉన్న పెట్రోల్ బంకులో గురువారం రైతులు తమ పొలం పనుల కోసం క్యాన్ లల్లో డీజిల్ పోస్తుండగా అందులో నీటి జాడలు కనబడడంతో రైతులు డీజిల్ పోస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీజిల్ తో పాటు వాటర్ రావడం వలన ఆ డీజిల్ ట్రాక్టర్‌లో పోయడంతో ఇంజన్ త్వరగా చెడిపోతుందని, రైతులు వాపోయారు. ఈ విషయంపై స్పందించిన వెన్నంపల్లి గ్రామ సర్పంచ్ కలవేన రమ రమేష్ ఇలా కల్తీ డీజిల్ పోసే పెట్రోల్ బంక్ పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# ముందస్తు ప్రణాళికతో చదివితే విజయం బానిస అవుతుంది

**గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి**

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు ముందస్తు ప్రణాళికతో చదువుకుంటే విజయం బానిస అవుతుందని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి అన్నారు ఈ మేరకు పట్టణంలోని గురుకులంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు విద్యార్థులు నిజజీవితంలో రాణించాలంటే సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు పదవ తరగతి విద్యార్థి దశకు చాలా కీలకమైనదని అన్నారు ఏకాగ్రత ఉంటే లక్ష్య సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపకాలను అందజేశారు అనంతరం గురుకుల సిబ్బందిని సన్మానించారు ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా ముస్తాబయి ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో గురుకుల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజి శేఖర్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి దేవేందర్ ఉపాధ్యక్షులు సంభోజి సునీల్ కార్యవర్గ సభ్యులు పిట్ట భూమయ్య గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలలో భవిత సెంటర్ విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాలు గల భవిత సెంటర్ విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారని భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పెద్ది శ్రీనివాస్ డి పద్మ తెలిపారు. ఈ మేరకు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలో భవిత సెంటర్ సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థి ఏ ఆదిత్య (8వ తరగతి) చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించడం జరిగినదని భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పి శ్రీనివాస్ డి పద్మ లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఏ .ఆదిత్యకు మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ దివ్యాంగ విద్యార్థులకు క్రీడ లలో పాల్గొనే సామర్థం ఉన్నదని అందుకే మా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే విధంగా చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని మెడల్ సాధించిన ఏ ఆదిత్యాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి మోహన్,ఫిజికల్ డైరెక్టర్ కే. కృష్ణ,భవిత ఐ ఈ ఆర్ పి లు పి. శ్రీనివాస్, డీ. పద్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా కాబోయే గవర్నర్, ప్రస్తుతఎఫ్ వి డి జి లయన్ మోర భద్రేశం హాజరైనారు. ఈ సమావేశంలో , ఆర్ సి కొల్లూరి జితేందర్, జెడ్ సి చింతల రవి, క్లబ్ సభ్యులందరి సమక్షంలో రాబోవు లయనిస్టిక్ ఇయర్ 202627 సంవత్సరమునకు క్లబ్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా లయన్ వల్లాల జగన్, సెక్రటరీగా లయన్ దూస రాము, ట్రెజరర్ గా లయన్ సిరిపురం రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గ సభ్యులను డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి ఆనందం ప్రతిపాదించగా ప్రస్తుత అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, ట్రెజరర్, కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, రీజియన్ సెక్రటరీ మహేశుని మల్లేశం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది లక్ష్మికాంతం బలపరిచారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తొడుపునూరి లక్ష్మయ్య, మామిడి రాజేష్ పవార్, మాదూరి శ్రీనివాస్, గొల్లపెల్లి నరేష్, బొల్లం జగదీష్, పెద్ది మురళి, దూస కైలాసపతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సుదర్శన హోమ కార్యక్రమం



రామడుగు, ప్రభాతవార్త :

రామడుగు మండలంలోని వెదిర గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం దేవాలయంలో వేద పండితులు శ్రీధర్ ఆచార్యులు, మధుసూనాచారి, విజయసారథి ఆచార్య ,వెంకటరమణ ఆధ్వర్యంలో స్వామివారి శ్రీ సుదర్శన హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ఆరాధన, సహస్ర నామార్చన, ద్రావిడ వేద పారాయణం, పూర్ణాహుతి, ద్రావిడ వేద శాత్తుమర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ నిర్వహకులు బి రెడ్డి సుమన ప్రేమ్ సాగర్ రెడ్డి, డాక్టర్ సుప్రజా, డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి ,గుర్రాల సుష్మిత త్రినాథ్ రెడ్డి ,ఉమ్మెత్తల సుధా వెంకటరమణారెడ్డి లతోపాటుగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేందర్ రావు ,మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి లతోపాటుగా గ్రామ పెద్దలు ,మహిళలు, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు . కాగా శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాలు పంచుకోవలసినదిగా నిర్వాహకులు కోరారు.

# చొప్పదండి వార్త



# ఉద్యోగులకు ఆరోగ్య భీమా ప్రకటించడం పట్ల హర్షం

**నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ**

జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:



ఉద్యోగులకు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభత్వం ప్రకటించిన ఆరోగ్య భీమా పథకాల పట్ల ఉద్యోగులు హర్షం ప్రకటించారని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ తెలిపారు.గురువారం నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశం సంఘం కార్యాలయంలో అరుణ అధ్యక్షతన జరుగగా పలు



తీర్మాణాలు చేశారు.భవిష్యత్తు కార్యాచరణ, సంఘం పటిష్టత, సభ్యుల ఐక్యత, ఉద్యోగుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రకటించిన స్కిముల పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూసమావేశం తీర్మానంచేసిందని అరుణ తెలిపారు.సమావేశంలో కార్యదర్శి నారాయణ, కోశాధికారి సతీష్, భాగ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అభిమానం టేకు కర్రతో నేమ్ ప్లేట్ రూపొందించిన వడ్రంగి వెంకటేష్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా 43వ వార్డు కౌన్సిలర్ సామిండ్ల వాణి శ్రీనివాస్‌పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామానికి చెందినగుగ్గిళ్ల వెంకటేష్ అనే అభిమాని తన వినూత్న ఆలోచనతో అందరి దృష్టిని ఆకర్షించారు.వృత్తిరీత్యా వడ్రంగి పని చేసే వెంకటేష్,కొత్త చైర్‌పర్సన్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలని భావించారు.సాధారణ పూలమాలలకు భిన్నంగా,తన వృత్తి నైపుణ్యాన్ని జోడించి రెండు రోజుల పాటు శ్రమించి టేకు కర్రపై అత్యంత ఆకర్షణీయంగా మున్సిపల్ చైర్‌పర్సన్ నేమ్ ప్లేట్‌ను తయారు చేసి గురువారం రోజున మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సామిండ్ల వాణి శ్రీనివాస్ ని కలిసిన వెంకటేష్,తాను స్వయంగా రూపొందించిన ఈ నేమ్ ప్లేట్‌ను ఆమెకు బహుకరించారు. ఈ వినూత్న కానుకను చూసి చైర్‌పర్సన్ ముగ్ధులయ్యారు.ఒక సామాన్య కార్యకర్త, అభిమాని తన వృత్తిని గౌరవిస్తూ ఇలాంటి అపురూపమైన బహుమతిని అందించడంపై ఆమె హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



# 7వ వార్డు అభ్యర్థి నీరుటి హైమలక్ష్మినారాయణకు సన్మానం

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

మహబూబాబాద్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీరుటి హైమలక్ష్మినారాయణ గెలుపొందగా గురువారం టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.



గురువారం రజాల్‌పేటలోని వారి స్వగృహంలో కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఎండి అరుణ్, అర్బన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, గాడిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో సొంతింటి కల సాకారం

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త :





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితోపేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని, ఆర్థిక స్తోమత లేక సొంత గృహం నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల ద్వారా సహకారం చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, గురువారం చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రూ.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టామని అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వం యొక్క సంకల్పమని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు గృహం మంజూరు చేసి గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.రాధ,ఎంపీవో ప్రదీప్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్,నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి నాయకులు ముకుంద రెడ్డి, బండారి శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షలను నిర్వహించారు. 128 మంది విద్యార్థులకు గాను127 మంది విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైరాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ మోహన్ కుమార్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని నరేష్ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూపాయలు ఐదు లక్షలు విరాళంగా అందజేశారు, గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి నరేష్ తనవంతుగా ఐదు లక్షలను గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ కు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య నాయకులు రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుమారు 45 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ మరియు పెన్నులు అందించిన హనుమాజీపేట గ్రామంలోని ఐదవ వార్డ్ సభ్యుడు పెద్దపల్లి మనోజ్ ముందుకు వచ్చారు పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి 45 మంది విద్యార్థిని విద్యార్థులకు స్వయంగా పరీక్ష ప్యాడ్ తో పాటు పెన్నులు గురువారం అందజేశారు ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికీ లోను కాకుండా ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు విద్యార్థులు విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులు మనోజ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు ఆడెపు విజయ్ గౌతమ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మొకిలే దేవేంద్ర తల్లి కుసుంబ భూధవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు, మనోహర్ రెడ్డి వెంట స్థానిక సర్పంచ్ ఆసినిపర్తి శోభానుధాకర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, నాయకులు మాదాసు ప్రసాద్, కూసుంబ జనార్దన్, పులి మనోహర్, గసికంటి ప్రవీణ్, కూసుంబ ప్రసాద్, లింగయ్య, మధు, నరేష్. సత్తయ్య లింగరావు తదితరులు ఉన్నారు.

## చిన్నన్న, పెద్దన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మామిడిపల్లి గ్రామంలో అత్యంత పురాతన దేవాలయం అయిన చిన్నన్న, పెద్దన్న ఆలయంలో శ్రీ మల్లీఖార్జున, వీరభద్ర స్వామి, నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాన, కల్యాణమహోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ అధ్వర్యంలో అత్యంత వైభంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారి విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చరణాలతో పాటు ఒగ్గు పూజారుల ఆటపాటలతో పూజలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఆరె కుల యూత్ సభ్యులు అన్నదానం కార్యక్రమాన్ని చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లకార్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తక్కళ్ల ఎల్లారెడ్డి, ఆదర్శ సొసైటీ చైర్మన్ ముత్యాల కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, కార్యదర్శి ముదాం సతీష్, మాజీ సర్పంచ్ కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :

ఇటీవల తల్లిదండ్రులు మృతి చెందడంతో నలుగురు కూతుర్లు అనాధలైన వారికి చేయూతనిందేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుకు వచ్చారు. గురువారం మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బాబు, నరసవ్వలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి నలుగురు కూతుళ్లు అనాథల అయ్యారు. దీంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు 98 ట్రస్ట్ సభ్యులు రూ. 22 వేలతో పాటు 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు. బాధిత కూతుర్లకు ధైర్యం కల్పించి, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇక్కడ సర్పంచ్ కుంటేలి నాగరాజు,98 ట్రస్ట్ సభ్యులు నీలం శేఖర్. సుమన్ పంతులు,వార్డ్ సభ్యులు విజయ్. మమత గంగయ్య, సిపిఎం నాయకులు నాగరాజు, మహేష్,నరేష్,పర్శరాములు తదితరులు ఉన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు మార్చి 25లోగా దరఖాస్తు చేయాలి

### జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద రెసిడెన్షియల్ మరియు నాన్‌రెసిడెన్షియల్ విభాగాల్లో ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసేందుకు ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఎంపికైన రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్, భోజనం, దుస్తులు మరియు పుస్తకాల కోసం ఒక్కొక్కరికి రూ. 42 వేలు, అలాగే నాన్‌రెసిడెన్షియల్ విద్యార్థులకు ట్యూషన్ మరియు ఇతర వసతుల కోసం రూ. 28 వేల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. ఆసక్తి గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దరఖాస్తు ఫారాల కోసం పెద్దపల్లిలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 25వ తేదీలోగా అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులను, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలి మరియు గిరిజన సంక్షేమ పాఠశాలల, ఉపాధ్యాయుల, విద్యార్థుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ రెండవ దశ పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి గారికి టీపీటీఫ్ జయశంకర్ జిల్లా పరిపాలనాధికారి కు మెమోరాండం సమర్పించడమైనది. జిల్లా అధ్యక్షులు బానోతు సేవ నాయక్, సమ్మయ్య, పెద్దన్న పాల్గొన్నారు.

# మంథని ముస్సిపల్ అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,**
**వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి**

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వాములుగా మారి పాలకవర్గానికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి లు అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టుల ఎంతో కీలకమైన వ్యక్తులని ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగిన వారికే ముందుగా తెలుస్తుందన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులను గుర్తించేందుకు సహకరించాలన్నారు. జర్నలిస్టుల సహకారం తో మంథని పట్టణ అభివృద్ధికి



కృషి చేస్తామన్నారు. అనంతరం జర్నలిస్టులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, పెండ్యాల రాంకుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగొర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడం హర్షనీయం

జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి ప్రభాతవార్త



మంథని జెఎన్టీయులోని విద్యార్థులకు కావాల్సిన క్రీడా సౌకర్యాలు కల్పిస్తామని, వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంథని జెఎన్టియు కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గురువారం ఖిబి" జోన్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐదున్నర సంవత్సరాల తరువాత యూనివర్శిటీలో స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటైందని, క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించడానికి ఉన్నతాధికారులు సంసిద్ధత తెలిపారన్నారు. క్రీడా సౌకర్యాలకు వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ల ను ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి చినాల సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, ఎంపైర్లు సత్య, రవికుమార్, నిఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సెమిఫైనల్లో మంథని జెఎన్టియు

మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్లో మంథని జట్టు ఆడిన రెండు మ్యాచ్లోను నెగ్గి సెమిఫైనలు అర్హత సాధించింది. ఉదయం జరిగిన మ్యాచ్ లో మంథని జట్టు మొదట బ్యాటింగ్ చేసి 133 పరుగులు చేసింది. వేణు 50, రమేష్ నాయక్ 22 పరుగులు చేయగా వాగ్దేవి బౌలర్లు విజయ్, సిద్దార్థ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 119 పరుగులే చేసి 14 పరుగుల తేడాతో ఓడింది. అజయ్ రెడ్డి 51, బద్రు 21 పరుగులు చేయగా అరవింద్ 3, సురేష్ 4 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సురేష్ కు దక్కింది. రెండవ మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 128 పరుగులు చేసింది. శ్యాం 27 పరుగులు చేశారు. అనంతరం జయముఖి ఇంజనీరింగ్ కళాశాల 118 పరుగులే చేయడంతో 10 పరుగుల తేడాతో ఓడింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బి అభినయ్ కి దక్కింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో మంథని జట్టు జయముఖి జట్టుపై భారీ స్కోర్ తేడాతో గెలిచి సెమిఫైనల్ బెర్తు ఖాయం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 205 పరుగులు చేసింది. రమేష్ నాయక్ 64, అరవింద్ 43, సురేష్ 30, హర్ష 22 పరుగులు చేయగా భువనచంద్ర 2 వికెట్లు తీశారు. అనంతరం జయముఖి కేవలం 119 పరుగులు చేసింది. ఫైజాన్ 27, వసి 32 పరుగులు చేయగా గణేష్, హర్ష చెరో 3, అరవింద్, వేణుయాదవ్ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హర్ష దక్కించుకున్నారు.

# మహిళకు విజయవంతమైన శస్త్ర చికిత్స

వైద్యులకు కలెక్టర్ అభినందన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ముత్తారం మండలానికి చెందిన 45 ఏళ్ల మహిళ (103 కిలోల బరువు) తీవ్ర కడుపునొప్పి, రక్తస్రావంతో బాధపడు తుండగా, మాజీ జడ్పీటీసీ ద్వారా విషయం తెలుసుకున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి సూచన మేరకు డీసీహెచ్ఎస్ డా. శ్రీధర్ ఆమెను పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించారు. గర్భకోశ సమస్యగా గుర్తించిన వైద్యులు, కేసు తీవ్రతను బట్టి హైదరాబాద్ నుండి నిపుణులైన డా. బి. శ్రీనివాస్ గారిని పిలిపించి అత్యంత సాహసోపేతమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. హైరిస్క్ ఆపరేషన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న వైద్య బృందాన్ని, ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర మొదటి పరీక్షలు

**-98 శాతం హాజరు నమోదు**

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం అత్యంత ప్రశాంతంగా ముగిసిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు జరిగిన తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4815 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, వారిలో 4731 మంది హాజరయ్యారని, 84 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 98 శాతం హాజరు నమోదైందని ఆమె వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, నిబంధనల ప్రకారం పరీక్షలు విజయవంతంగా జరిగాయని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ద్వారా విడుదల చేసిన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# అడ్వాంట గోల్డెన్ వండర్ మిర్చితో సిరుల పంట

**క్షేత్ర ప్రదర్శనలో రైతులకు అవగాహన**

మహాదేవపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అడ్వాంట సీడ్స్ కంపెనీకి చెందిన గోల్డెన్ వండర్ మిర్చి రకం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామానికి చెందిన రైతు కొడవండ్ల నారాయణ తన పొలంలో సాగు చేసిన మిర్చి తోటలో గురువారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది రైతులు తరలివచ్చారు.

మంథని వార్త



# కరీంనగర్ కార్పొరేటర్‌కు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం కరీంనగర్ 56వ కార్పొరేటర్ తాటి ప్రభావతిమనోహర్‌ని ఘనంగా సన్మానించారు. రత్నాపూర్ స్వస్థలం కు చెందిన ప్రభావతి రెండో సారి కరీంనగర్56వ డివిజన్ నుండి గెలుపొంద్నిది. రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభావతికి ఘన సన్మానం చేసి ,శాల్వాలు కప్పి,పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, స్థానిక నాయకులు కొండు అంజన్న,కొండు. లక్ష్మణ్,కొప్పుల రవీందర్ రావు,కొండు.లక్ష్మీ, పల్లె అమర,బొంగురాల రవి, సందెవేన కుమార్,బోగే సతీష్,ఖండే కిష్టయ్య, బర్ల వెంకన్న, ఇజ్జగిరి సంపత్,గుండా రాదయ్య,పానుగంటి ప్రశాంత్,కాపర్తి వెంకటేష్, పబ్బా సది, సింగరపు నగేష్,దాసరి మల్లన్న,గూడెపు లక్ష్మారెడ్డి, గుమ్మనూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పన్నూరులో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గురువారం ఒక ప్రకటన తెలిపారు.ఆలయ 12వ వార్షికోత్సవంసందర్భంగా పూజా కార్యక్రమాలు ఉదయం 7:00గం లకు స్వామి వారికీ అభిషేకం (పంచామృతములతో) స్వామి వారి దర్శనం, ఉదయం 10.00గం లకు హోమము పూజా కార్యక్రమం, ప్రారంభం అనంతరం, తీర్థ ప్రసాదం వితరణ మధ్యాహ్నం 1:00గం లకు మహాప్రసాదం అన్నదానం కార్యక్రమములు నిర్వహించనున్నట్లు, కావున భక్తులు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# ఆర్టీఐ సెమినార్‌కు ఆరెల్లి మల్లేష్‌కు ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈనెల 27, 28న హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి వనరుల సంస్థ (ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి)లో ఈ నెలలో జరగనున్న ఆర్టీఐ రాష్ట్ర ప్రతినిధుల సెమినార్‌కు పెద్దపల్లి జిల్లా నుండి ఆరెల్లి మల్లేష్‌కి ఆహ్వానం అందింది.యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధిగా, సమాచార హక్కు చట్టంపై నిర్వహించే ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన పాల్గొంటారని రాష్ట్ర ప్రతినిధులు తెలిపారు. సమాచార హక్కు చట్టం బలోపేతం మరియు పౌరుల అవగాహనపై ఈ సెమినార్‌లో కీలక చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మల్లేష్ కి అభినందనలు తెలియజేశారు.

# దోమల వ్యాప్తి నివారణకు ఫాగింగ్

**పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:** మండలంలోని హనుమంతుపేట గ్రామ సర్పంచ్ మేడగోని శ్రీనివాస్ గౌడ్ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గురువారం గ్రామంలోనీ ప్రధాన వీధుల్లో దోమలు అధికంగా ఉండే ప్రాంతంలో ఫాగింగ్ చేసినట్లు పేర్కొన్నారు. డెంగ్యూ మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు

## జగిత్యాల రూరల్,అర్బన్ నిరుద్యోగులకు ఫిబ్రవరి 28న ఉచిత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ మేళా

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్,అర్బన్ మండలాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు 2026 ఫిబ్రవరి28 రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉచిత ఎంప్లాయిమెంట్ కార్డు రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిబి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే అభ్యర్థుల వయస్సు 14 ఏళ్ల నుండి 54 ఏళ్ల లోపు ఉండి,పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు,ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 01 గంట 30 నిమిషాల వరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం రూమ్ నెంబర్ 218,రెండవ అంతస్తులో,10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమోలు,1 నుండి 7వ తరగతి వరకు జగిత్యాల జిల్లాలో చదివిన బోనఫైడ్ సర్టిఫికెట్లు,పదవ తరగతి పాస్ కాని వారు ఒరిజినల్ ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తోపాటుగా కులం సర్టిఫికెట్,ఆధార్ కార్డుతో హాజరవ్వాలన్నారు.ఈ కార్డు రిజిస్ట్రేషన్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగుల జాబితాను ప్రభుత్వం గుర్తించడం జరుగుతుందని.ఇప్పటి వరకు ఎంప్లాయిమెంట్ కార్డు లేని వారు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ టీఆర్ నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డీలర్ రవి కుమారుడు,జగిత్యాల అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రటరీ జెల్లా అనుదీప్ మృతి పట్ల జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మన్ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ధరూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ అనుదీప్ మరణించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో గురువారం రోజున వారి నివాసానికి వెళ్లిన జ్యోతి లక్ష్మణ్,అనుదీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శలో వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం గౌరవ చేర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మరియు వైస్ చైర్మన్ జీనాత్ పర్వీన్ మరియు కౌన్సిలర్లు ధరూర్ క్యాంప్ యందు గల మహాత్మా జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహము లకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ కోసం మహనీయులు చేసిన సేవలను స్మరించుకున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగ సంఘం

జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య

జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రివర్గంలో ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ గురించి నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రివర్గానికి తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల జగిత్యాల జిల్లా సంఘం తరఫునుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వ పథకాలు ఏ కార్యక్రమం చేపట్టిన దానికి మా వంతుగా అన్ని కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయడానికి కోసం కృషి చేస్తామని చెప్పి పైన తెలిపిన కార్యవర్గం తెలపడం జరిగినది. అంతేకాదు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం అన్ని విధాల ఉద్యోగులకు అందిస్తున్నటువంటి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షులు బి.చంద్రయ్య,కార్యదర్శి వేణు,ముజహిద్ ఖాన్,ఉపాధ్యక్షులు వీరయ్య,పట్టణ అధ్యక్షుడు,పట్టణ కార్యదర్శ,జిల్లా కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

– భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అధికారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినటట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని అన్నారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 7వ వార్డు అభ్యర్థి నీరుటి హైమలక్ష్మినారాయణకు సన్మానం

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:

మహబూబాబాద్‌లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీరుటి హైమలక్ష్మినారాయణ గెలుపొందగా గురువారం టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువారం రజాల్‌పేటలోని వారి స్వగృహంలో కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఎండి అరుణ్, అర్బన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, గాడిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

## అనారోగ్యంతో బాధపడుతున్న భీమయ్యను పరామర్శించిన కటారి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని భీమ్రాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ బొమ్మెన రాజమ్మ భర్త బొమ్మన భీమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు గురువారం ఆయనను పరామర్శించారు.కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన భీమయ్య ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కటారి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న కటారి చంద్రశేఖర రావు, భీమయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సాక్షి ఆర్‌సి ఇంచార్జ్ బొమ్మన కుమార్, సర్పంచ్ కొలగల శ్రీలత, గంగచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టంపేట రమేష్ రెడ్డి,మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం,కమలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులతో పాటు,షూస్, బెల్టులను గ్రామ సర్పంచ్ కుమార్ తిరుపతి గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు ఇతర సౌకర్యాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాలపై పెగడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు మండల కేంద్రంలో నిర్వహించారు. పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రతకు కంటిచూపు కీలకం : సిపి గౌస్‌అలం

## డ్రైవర్లకు ఉచిత కంటిపరీక్ష

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





సింగాపూర్ కిట్స్ కళాశాలలో హుజురాబాద్ డివిజన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు కరీంనగర్



రహదారి భద్రతకు కంటిచూపు కీలకమని, మోటర్ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మోటర్ డ్రైవర్లకు, ఉచిత కంటి పరీక్ష కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం హజరైయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని సిపి గౌస్ అలం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, పట్టణానికి చెందిన నేత్ర వైద్య కంటి నిపుణులతో పాటు మరికొంతమంది వైద్య నిపుణులు కలిసి ఉచిత కంటి పరీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిపి గౌస్ అలం మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు కంటిచూపు అత్యంత కీలకమైందని, కంటిచూపు సరిగా లేనప్పుడు వాహనాలు సరిగా నడపకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్క డ్రైవర్ కంటి పరీక్షలను చేసుకుని వారి ప్రయాణాన్ని సుగుమనం చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పాటించడంలో ప్రతి ఒక్కరు కఋషి చేయాలని దురలావాట్లకు దూరంగా ఉండి మద్యపానం సేవించకుండా వాహనాలు నడిపి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కంటిపరీక్ష నిర్వహించుకున్న డ్రైవర్లకు కళ్లజోడు అందజేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి, సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మీనారయణ, వీణవంక, హుజురాబాద్, కేశవపట్నం ఎస్సైలు పలువురు పాల్గొన్నారు.

### కొద్దిపాటి జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

**-సిపి గౌస్ అలం..**

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా గాయపడుతున్నది యువతేనని, కొద్ది పాటి జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని సిపి గౌస్ అలం అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కళాశాలలో హుజురాబాద్ డివిజన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలం ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా సిపి గౌస్ అలం, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్‌లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కాళ్లకు, చేతులకు గాయాలు అయినట్లయితే సులభంగా నయం చేసుకోవచ్చు.. రోడ్డు ప్రమాదంలో తలకు గాయం అయినట్లయితే ప్రాణాలు పోయే అవకాశం ఉందని, అందుకు ప్రతి ఒక్కరు హెల్మెట్ (శిరస్రానము) ధరించాలని, దాని వల్ల ద్విచక్ర వాహనాదారునికి శ్రీరామ రక్షగా ఉంటుందన్నారు. కారు, జీపులను నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, చదువు కోసం ఇంటి నుండి బయలుదేరిన విద్యార్థి తిరిగి ఇంటికి క్షేమంగా చేరాలన్నారు. వాహనం నడిపేటప్పుడు మన పక్కనుండి వేరే వాహనం వేగంగా వెళ్లినప్పుడు ఆ వాహనాన్ని వెంబడించకుండా రోడ్డు భద్రత నియామాలు పాటించి వెళ్లాలన్నారు. రోడ్డుపై అధిక వేగంగా ప్రయాణిస్తూ.. ఉద్యోగం చేయువారం వివిధ పనులకు వెళ్లేవారు రోడ్డు ప్రమాదాలు బారినపడే అవకాశం ఉందని, ఒక కుటుంబ యజమాని రోడ్డు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబానికి ఆర్థికంగా క్షీణించిపోతుందని, విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై వివరించాలని సిపి గౌస్‌అలం అన్నారు. వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించరాదని, రోడ్డు మీద వెళ్లే పాదచారులు ఉంటారని వాహానాన్ని ఎట్టి పరిస్థితుల్లో వేగంగా, రోడ్డు భద్రత నియమాలు ఉల్లఘించి నడపరాదని ఆయన సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో వాలంటీర్లుగా పనిచేసిన ఎన్‌సిసి విద్యార్థులకు సిపి గౌస్ అలం ప్రశంస పత్రాలను అందజేసారు. సైదాపూర్, శంకరపట్నం మండలాలకు చెందిన పలువురికి లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు కర్ణాకర్, వెంకట్, లక్ష్మీనారయణ, అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- పదో తరగతి విద్యార్థులు చదవాలి..రాయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బొప్పాపూర్ జడ్పీ హై స్కూల్ లో పనులు..
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26,ప్రభాత వార్త:





పీఎంశ్రీ కింద ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత విద్యాలయంలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, సైన్సు ల్యాబ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. పనుల్లో మరింత వేగం పెంచాలని, రానున్న 20 రోజుల్లో పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం విద్యాలయంలో విద్యార్థులు సంఖ్య, ఎన్ని తరగతి గదులు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలిఅనంతరం పదో తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ కు వెళ్లి వారితో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకమని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకొని, ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలిఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బొప్పాపూర్ గ్రామంలో మంద స్వరూప ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ పరిశీలించి, లబ్దిదారుతో మాట్లాడారు. నిర్మాణం ఎప్పుడు మొదలు పెట్టారు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిందా అని ఆరా తీశారు. మూడు విడుతల్లో కలిపి తనకు మొత్తం రూ. నాలుగు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ దృష్టికి మంద స్వరూప తీసుకువెళ్లారు. మిగతా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారుకు కలెక్టర్ సూచించారు. తుది దశ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, హౌసింగ్ డీఈ ముజఫర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణరావు, ఎంఈఓ, ఏఈలు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

- శుభాకాంక్షలు తెలియజేసిన

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా గరిమ అగ్రవాల్ పూర్తిస్థాయి కలెక్టర్ గా ప్రభుత్వం బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 2025 న బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయి బాధ్యతలు గురువారం జిల్లా సమకృత కార్యాలయంలో స్వీకరించారు. అనంతరం అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం అందించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వేగంగా అభివృద్ధి పనులు

## -కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల, ప్రభాతవార్త:





ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 60 మంది కళ్యాణ లక్ష్మి ్ర,షాది ముబాకర్ లబ్ధిదారులకు రు.60,06,960 / లక్షల చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పలు గ్రామాలలో మంజూరైన తారు రోడ్ల పనులు అవుతున్నాయని అలాగే గ్రామాలలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అదేవిధంగా మండల కేంద్రంలో కోటి యాభై లక్షలతో గ్రామంలో మడక రోడ్డు నుండి ఎస్సారెస్పీ కెనాల్ వరకు ఇరువైపులా డ్రైనేజీలు అయ్యాయని అలాగే ఇంకా కొంత డ్రైనేజీ పూర్తి కావడానికి మరిన్ని నిధులు అవసరమని అలాగే మండల కేంద్రంలో తాగునీటి సౌకర్యం కోసం రెండు మంచినీటి ట్యాంకులకు నిర్మాణానికి 90 లక్షలతో ప్రారంభించుకున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు మహిళలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, సర్పంచులు పల్లె కనకయ్య, అంబాల సారమ్మ కొమురయ్య, రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి,గోలి లింగారెడ్డి, ఆవాల ప్రసాద్, తంగళ్ళ నరసింహారెడ్డి, గుగులోత్ నిమ్మ నాయక్, రంగు మల్లేశం గౌడ్ మాజీ సర్పంచులు సామడిల్లి శంకర్, అంకం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య, పడాల రాజు, కంకణాల భాస్కర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి రాజయ్య, దూలం సదానందం, ఉడుగె సదయ్య, గుగులోత్ లింగేష్ నాయక్ తో పాటు ఆర్ఐ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు,మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.